teenmaardesk@gmail.com

RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు ...

తెలుగు దిన పత్రిక


ములుగు | సంపుటి : 03 | సంచిక : 212 | చీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | శనివారం | 30 నవంబర్ 2024 | పేజీలు : 08 | వెల ₹ 5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

## ఆరు గ్యారంటీలపై చార్జిషీటు విడుదల చేయనున్న బీజేపీ

**కాంగ్రెస్ ఆరు గ్యారంటీల గారడీ అంటూ బీజేపీ సెటైర్లు**

**పాలన 6 అబద్ధాలు 66 మోసాలు అని పిర్యాదుల సేకరణ**




హైదరాబాద్, నవంబరు 29 (తీన్మార్ న్యూస్): కాంగ్రెస్ ఆరు గ్యారంటీల గారడీ అంటూ బీజేపీ చార్జిషీటు విడుదల చేయనుంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలన 6 అబద్ధాలు 66 మోసాలు అని పేర్కొంటూ బాధితుల నుంచి ఫిర్యాదులు స్వీకరించాలని బీజేపీ నిర్ణయించింది. ఆదివారం ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపింది. బాధితులు తమ ఫిర్యాదులను 9240015427 నెంబరుకు కాల్ చేయాలని కోరింది. ఈ మేరకు ప్రత్యేక కరపత్రాన్ని రూపొందించింది.



## ప్రజాపాలన విజయోత్సవాలపై ప్రభుత్వం షెడ్యూల్ రిలీజ్

1 నుంచి 9 వరకు ప్రారంభోత్సవాలు

మొదటి రోజు ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ బడులకు శంకుస్థాపన

చివరి రోజు తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ

ట్యాంక్‌బండ్‌పై ముగింపు వేడుకలు

.. వివరాలు 2లో



## ఐటీ ఉద్యోగాల సాధనపై టి-సాట్ ప్రోగ్రామ్స్



ఐటీ ఉద్యోగుల కోసం వీఎల్ఎస్ఐ అవేర్నెస్ ప్రోగ్రాం

ఐదు నెలల పాటు ప్రత్యేక ప్రత్యక్ష ప్రసార కార్యక్రమాలు

.. వివరాలు 2లో



## ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో



# ఫస్ట్ ప్రియారిటీ నిరుపేదలకే



**అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి సూచనలు**

**ఇండ్ల మంజూరు విధివిధానాలు అంశాలపై సీఎం సమీక్షా**

**అవసరమైన సాంకేతికతను వాడాలని ఆదేశాలు**

హైదరాబాద్, నవంబర్ 29 (తీన్మార్ న్యూస్): ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో అత్యంత నిరుపేదలకు ఫస్ట్ ప్రియారిటీ ఇవ్వాలని అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. ముఖ్యంగా దివ్యాంగులు, వ్యవసాయ కూలీలు, సాగుభూమి లేని వారు, పారిశుద్ధ్య కార్మికులు ఇలా ప్రాధాన్యత క్రమాన్ని ఎంచుకోవాలని

మిగతా 2 లో

## ప్రభుత్వరంగ సంస్థల, సొసైటీల ఉద్యోగులకు శుభవార్త

**ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లతో సమానంగా మధ్యంతర భృతి**



.. వివరాలు 2లో

## కాంగ్రెస్ ప్రభుత్వంపై ఎమ్మెల్యే కేటీఆర్ కీలక వ్యాఖ్యలు

**సమైక్యాంధ్ర సంచులు మోసిన ద్రోహి రేవంత్‌రెడ్డి అని ఘాటు వ్యాఖ్యలు**



తెలంగాణ బ్యూరో, నవంబర్ 29 (తీన్మార్ న్యూస్): కాంగ్రెస్ ప్రభుత్వం పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం తెలంగాణ భవన్‌లో దీక్షా దివస్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా

మిగతా 2 లో



## మూసీ ప్రాజెక్టుకు సాంకేతికత ఇచ్చుటకు ఇజ్రాయెల్ సంసిద్ధం

**ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు హర్షం వ్యక్తం**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టుకు సాంకేతిక పరిజ్ఞానం అందించడానికి ఇజ్రాయెల్ సంసిద్ధత వ్యక్తం పట్ల ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు హర్షం వ్యక్తం చేశారు. సచివాలయంలో తనను కలిసిన ఆ దేశపు రాయబారి రువెన్ అజర్‌కు ఆయన ఈ మేరకు కృతజ్ఞతలు తెలిపారు.

హైదరాబాద్, నవంబర్ 29 (తీన్మార్ న్యూస్): రెండు దేశాల మధ్య పరస్పర సహకారానికి ఇజ్రాయెల్ ఎంతో ఆసక్తి కనబర్చడం సంతోషంగా ఉందని ఈ సందర్భంగా ఆయన వ్యాఖ్యానించారు. కృత్రిమ మేథ, సైబర్ సెక్యూరిటీలో ఇజ్రాయెల్ ప్రపంచంలోనే అగ్రగామిగా ఉందని, ఆ రంగాల్లో తెలంగాణకు సహకరించాలని శ్రీధర్ బాబు

మిగతా 2 లో

## పారిశుధ్య నిర్వహణ ప్రైవేటీకరణకు జీహెచ్ఎంసీ ఆసక్తి

**అప్పగించేందుకు రంగం సిద్ధం చేసిన అధికారులు**

**కారిడార్ల వారీగా ఏజెన్సీల ఎంపిక**

**అదే ఫైల్‌లో స్వీపింగ్ కాంట్రాక్టు గడువు పొడిగింపు**

**అధికారుల తీరుపై అనుమానాలు**




హైదరాబాద్, నవంబర్ 29 (తీన్మార్ న్యూస్): పారిశుధ్య నిర్వహణ ప్రైవేటీకరణకు జీహెచ్ఎంసీ అమితాసక్తి చూపుతోంది. ఈసారి టెండర్ లేకుండా మరో 64.40 కిలోమీటర్ల పరిధిలోని కారిడార్లను ఏజెన్సీలకు అప్పగించేందుకు అధికారులు రంగం సిద్ధం చేస్తున్నారు. అదే సమయంలో ఇప్పటికే ఏజెన్సీల ఆధీనంలో ఉన్న 60.15 కిలోమీటర్ల (ఖైరతాబాద్ జోన్) పరిధిలోని స్వీపింగ్ కాంట్రాక్టు గడువు కూడా పొడిగించాలని భావిస్తున్నారు. దీనికి

మిగతా 2 లో




## లగచర్ల భూ సేకరణపై ప్రభుత్వం సంచలన నిర్ణయం

**అక్కడ భూ సేకరణను రద్దు చేయాలని నిర్ణయం**

**ఈ మేరకు ఉత్తర్వులను విడుదల చేసిన అధికారులు**

వికారాబాద్, నవంబర్ 29 (తీన్మార్ న్యూస్): రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన లగచర్ల భూ సేకరణ వ్యవహారంపై ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. అక్కడ భూ సేకరణను రద్దు చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు అధికారిక ఉత్తర్వులను కాసేపటి అధికారులు విడుదల చేశారు. భూ సేకరణ చట్టం-2013 లోని సెక్షన్ 93 ప్రకారం లగచర్ల భూ సేకరణను ఉపసంహరించుకున్నట్లు నోటిఫికేషన్ విడులైంది. గ్రామాల్లో అభిప్రాయ సేకరణ

మిగతా 2 లో




## రెండు మెడికల్ కాలేజీల ఆస్తులను అటాచ్ చేసిన ఈడీ

**రూ.5.34 కోట్ల మేర ఆస్తులుగా గుర్తించినట్లు సమాచారం**

**రిజిస్ట్రార్ ఫిర్యాదుపై ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈడీ దర్యాప్తు**

హైదరాబాద్, నవంబర్ 29 (తీన్మార్ న్యూస్): మేనేజ్‌మెంట్ కోటాలో పీజీ మెడికల్ సీట్లను బ్లాక్ చేసిన కేసులో చల్మెడ ఆనందరావు

మిగతా 2 లో

## రామప్ప, సోమశిల పర్యాటక అభివృద్ధికి రూ.141.84 కోట్లు

**కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి**



హైదరాబాద్, నవంబరు 29 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. రాష్ట్రంలోని ప్రపంచ వారసత్వ కట్టడం రామప్ప, సోమశిల పర్యాటక సర్క్యూట్ ప్రాజెక్టుల అభివృద్ధికి కేంద్రం రూ.141.84 కోట్లు మంజూరు చేసిందని చెప్పారు. సాస్కి (స్పెషల్ అసిస్టెన్స్ టు స్టేట్స్, యూనియన్ టెరిటోరిస్ ఫర్

మిగతా 2 లో



## కేంద్ర ఓబీసీలో 40 కులాల చేర్పుకు బీసీ కమిషన్ తీర్మానం

**ఇదివరకే ప్రతిపాదనలు పంపిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం**

తెలంగాణ బ్యూరో, నవంబర్ 29 (తీన్మార్ న్యూస్): తెలంగాణ బీసీ కమిషన్ శుక్రవారం సంచలన తీర్మానం చేసింది. తెలంగాణలో బీసీ జాబితాలో ఉండి ఓబీసీ జాబితాలో లేని 40 కులాలను చేర్చాలని బీసీ కమిషన్ తీర్మానించింది. తెలంగాణలో బీసీ కమిషన్ ఇటీవల పాత ఉమ్మడి జిల్లా కేంద్రాల్లో జరిపిన బహిరంగ

మిగతా 2 లో

# ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో ఫస్ట్ ప్రియారిటీ నిరుపేదలకే



మొదటి పేజీ తరువాయి

పేర్కొన్నారు. శుక్రవారం (నవంబర్ 29) మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సలహాదారు వేం నరేందర్ రెడ్డితో కలిసి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు విధివిధానాలు, లబ్ధిదారుల ఎంపిక తదితర అంశాలపై హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో సీఎం రేవంత్ రెడ్డి ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి పలు కీలక సూచనలు చేశారు. తొలి దశలో సొంత స్థలాలున్న వారికే ప్రాధాన్యత ఇస్తుండటంతో అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలన్న సీఎం రేవంత్ ఈ విషయంలో గ్రామ కార్యదర్శితో పాటు మండల స్థాయి అధికారులను బాధ్యులను చేయాలని పేర్కొన్నారు. అందుకోసం అవసరమైన సాంకేతికతను వినియోగించుకోవాలని ముఖ్యంగా ఇందిరమ్మ యాప్‌లో ఎలాంటి లోపాలు, లోటుపాట్లు లేకుండా చూడాలని ఆదేశించారు. ఆదివాసీ ప్రాంతాలు, ఐటీడీఏల పరిధిలో ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి ప్రత్యేక కోటా ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలని చెప్పారు. లబ్దిదారులు ఎవరైనా ఇందిరమ్మ ఇళ్లకు అదనంగా గదులు నిర్మించుకోవాలని ఆసక్తి చూపితే అందుకు అవకాశం కల్పించాలని లబ్ధిదారులకు గుడ్ న్యూస్ చెప్పారు. ఈ పథకం సమర్థవంతంగా కొనసాగించడానికి గృహ నిర్మాణ శాఖలో అవసరమైన అధికారులు, సిబ్బందిని నియమించుకోవాలని సూచించారు.

## పారిశుధ్య నిర్వహణ ప్రైవేటీకరణకు జీహెచ్ఎంసీ ఆసక్తి




మొదటి పేజీ తరువాయి

సంబంధించిన ఫైల్ వేగంగా కదులుతోంది. చార్మినార్ జోన్ పరిధిలో మరో 13 కిలోమీటర్ల స్ట్రెచ్‌ల పారిశుధ్య నిర్వహణను ఏజెన్సీలు నిర్వహిస్తున్నాయి. పర్యాటకప్రాంతాలు, వీవీఐపీ/వీఐపీలు, వాహనాల రద్దీ ఎక్కువగా ఉండే రోడ్ల పారిశుధ్య నిర్వహణను ప్రైవేట్ సంస్థలకు గతంలో అధికారులు అప్పగించారు. ఒప్పంద కాలవ్యవధి ముగియగా పొడిగించిన గడువు నవంబరు 30తో ముగియనుంది. రెన్యూవల్ లేదా కొత్త ఏజెన్సీ ఎంపికకు చర్యలు తీసుకోవాలని కేంద్ర కార్యాలయం నుంచి ఖైరతాబాద్ జోన్‌కు పంపిన ప్రతిపాదనల్లో పేర్కొన్నారు. కాగా అదే ఫైల్‌లో నూతన రహదారుల అప్పగింతకు సంబంధించి కారిడార్ల వారీగా ఏజెన్సీల పేర్లూ ఉండడం అనుమానాలకు తావిస్తోంది. ఇప్పటి వరకు సంబంధిత టెండర్ నోటిఫికేషన్ ప్రకటించకపోవడం గమనార్హం.

### టెండర్లు పిలుస్తాం


కొత్తగా ప్రతిపాదించిన స్ట్రెచ్‌ల పారిశుధ్య నిర్వహణకు ఏజెన్సీల ఎంపిక కోసం టెండర్ పిలుస్తామని పారిశుధ్య నిర్వహణ విభాగం వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటికే ఏజెన్సీల పరిధిలోని కారిడార్లకు సంబంధించి రెన్యూవల్ చేయాలా? అన్నింటికి కలిపి బిడ్‌లు ఆహ్వానించాలా? అన్నది చర్చిస్తున్నట్టు పేర్కొన్నారు.

### ఏటా రూ.47 కోట్ల భారం

పర్యాటక ప్రాంతాలు, గ్రేటర్‌లోని పలు ప్రధాన రహదారుల్లో 24 గంటలూ స్వీపింగ్ జరిగేలా మెక్‌లిన్, ఇక్సోరా కంపెనీలకు బాధ్యత అప్పగించారు. 73 కిలోమీటర్ల మేర రహదారుల్లో మూడు షిఫ్టులుగా కార్మికులు స్వీపింగ్ చేస్తున్నారు. సాధారణంగా రోజుకోమారు రహదారులను ఊడుస్తారు. దేశ, విదేశీ సందర్శకులు రానున్న దృష్ట్యా పర్యాటక ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండాలని, వీవీఐపీలు, వీఐపీలు రాకపోకలు సాగించే మార్గాల్లో చెత్తా చెదారం కనిపించవద్దని 24 గంటల స్వీపింగ్‌కు ప్రైవేట్ సంస్థల ద్వారా శ్రీకారం చుట్టారు. ఇందుకుగాను కిలోమీటర్‌కు సగటున నెలకు రూ.3.12 లక్షలు ఖర్చు చేస్తున్నారు. జీహెచ్ఎంసీ కార్మికులు చేస్తున్న స్వీపింగ్‌కు నెలకు అయ్యే వ్యయం రూ.40 వేలతో పోలిస్తే ఇది ఎనిమిది రెట్లు అధికం. మరో 64 కిలోమీటర్లు ప్రైవేటుకు అప్పగించనున్న నేపథ్యంలో సంస్థపై నెలకు రూ.2 కోట్ల చొప్పున ఏటా రూ.24 కోట్ల ఆర్థిక భారం పడనుంది. గతంలోనే అప్పగించిన రోడ్లకు ప్రస్తుతం ఏటా రూ.22.46 కోట్లు చెల్లిస్తున్నారు. ఇక నుంచి ఈ మొత్తం రూ.47 కోట్లకు పెరగనుంది. ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతోన్న సంస్థకు ఇది అదనపు భారమే.

## లగచర్ల భూ సేకరణపై ప్రభుత్వం సంచలన నిర్ణయం

మొదటి పేజీ తరువాయి




తరువాతే ఈ నిర్ణయాన్ని తీసుకున్నట్లుగా వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ వెల్లడించారు. అయితే, భూ సేకరణ నోటిఫికేషన్‌పై దుద్యాల మండలం తహసీల్దార్ కిషన్‌ను వివరణ కోరగా లగచర్ల గ్రామంలో భూసేకరణ ఉపసంహరణ పబ్లిక్ నోటిఫికేషన్ విడుదల ఆయన మాట వాస్తవమేనని, కానీ జిల్లా కలెక్టర్ నుంచి తమకు ఎలాంటి అధికారిక సమాచారం ఇంకా రాలేదని వెల్లడించారు. కాగా, వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం లగచర్ల భూ సేకరణ విషయంలో అభిప్రాయ సేకరణకు వెళ్లి కలెక్టర్, అధికారులపై గ్రామస్థులు దాడి చేయడం రాష్ట వ్యాప్తంగా సంచలనం సృష్టించింది. అయితే, ఈ ఘటనను సీరియస్‌గా తీసుకున్న ప్రభుత్వం దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. దాడికి పాల్పడిన 50 మందికిపైగా గ్రామస్తులపై పోలీసులు కేసులు నమోదు చేసి వివిధ పోలీస్ స్టేషన్లకు తరలించారు. అయితే, కలెక్టర్, అధికారుల దాడిలో కుట్ర కోణం ఉందంటూ ప్రాథమిక దర్యాప్తులో భాగంగా కొడంగల్ బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి, అతడి ప్రధాన అనుచరుడు భోగమోని సురేష్‌లపై పోలీసులు కేసులు నమోదు చేసి వారిని అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించారు. ఈ క్రమంలోనే లగచర్ల బాధితులంతా కలిసి ఢిల్లీలోని ఎస్సీ, ఎస్టీ కమిషన్, జాతీయ మానవ హక్కుల కమిషన్, జాతీయ మహిళా కమిషన్‌ను కలిసి వారిపై పోలీసులు చేసిన దాడులు, అక్రమ అరెస్టులపై ఫిర్యాదు చేశారు. అయితే, వారి ఫిర్యాదు మేరకు ఘటనను సుమోటోగా స్వీకరించిన జాతీయ మానవ హక్కుల కమిషన్ రెండు వారాల్లోగా సమగ్ర నివేదిక ఇవ్వాలని తెలంగాణ చీఫ్ సెక్రటరీ శాంతికుమారి, డీజీపీ జితేందర్ కు నోటీసులు జారీ చేసింది. అదేవిధంగా తక్షణ పరిశీలన కోసం తమ అధికారుల బృందాన్ని లగచర్లకు పంపింది. కానీ, అనూహ్యంగా రాష్ట్ర ప్రభుత్వం లగచర్ల భూసేకరణపై వెనక్కి తగ్గింది. భూ సేకరణను ఉపసంహరించుకుంటున్నట్లుగా నోటిఫికేషన్‌ను విడుదల చేసింది.

## ప్రజాపాలన విజయోత్సవాలపై ప్రభుత్వం షెడ్యూల్ రిలీజ్



తెలంగాణ బ్యూరో, నవంబర్ 29 (తీన్మార్ న్యూస్): ప్రజాపాలన విజయోత్సవాలపై రాష్ట్ర ప్రభుత్వం షెడ్యూల్ రిలీజ్ చేసింది. వచ్చే నెల 1 నుంచి 9 దాకా వరుస కార్యక్రమాలను నిర్వహించనున్నారు. మొదటి రోజు ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ రెండో దశకు శంకుస్థాపన కార్యక్రమాలు చేపట్టనున్నారు. ఇందులో భాగంగా విద్యార్థుల కోసం వ్యాసరచన, సీఎం కప్ పోటీలు (డిసెంబర్ 1 నుంచి 8 వరకు) నిర్వహించనున్నారు. రెండో తేదీన 16 నర్సింగ్, 28 పారా మెడికల్ కాలేజీలు, 213 కొత్త అంబులెన్సులు, 33 ట్రాన్స్ జెండర్ క్లినిక్‌లు, ట్రాఫిక్ వలంటీర్లుగా ట్రాన్స్ జెండర్లపై పైలట్ ప్రాజెక్టు ప్రారంభించనున్నారు. 3న రూ.150 కోట్ల విలువైన బ్యూటిఫికేషన్ పనులు, కేబీఆర్ పార్క్ సమీపంలో 6 జంక్షన్ల అభివృద్ధి పనులు ప్రారంభించనున్నారు. 4న తెలంగాణ ఫారెస్ట్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ భవన శంకుస్థాపన, వర్చువల్ సఫారీ, వృక్ష పరిచయం కేంద్రాన్ని ఓపెన్ చేయనున్నారు. అలాగే, 9,007 మందికి నియామక పత్రాల పంపిణీ చేపట్టనున్నారు. 5న ఇందిరా మహిళా శక్తి బజార్ ప్రారంభం, మేడ్చల్, మల్లేపల్లి, నల్గొండలోని ఐటీఐల్లో అడ్వాన్స్ డ్ టెక్నాలజీ సెంటర్లు, ఘట్ కేసర్ లో బాలికల ఐటీఐ కాలేజీని స్టార్ట్ చేయనున్నారు. 6న యాదాద్రి పవర్ ప్లాంట్ లో విద్యుదుత్పత్తి ప్రారంభించనున్నారు. అదే రోజు 244 సబ్‌స్టేషన్లకు శంకుస్థాపన చేయనున్నారు. 7న స్టేట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ ప్రారంభం, పోలీస్ బ్యాండ్ ప్రదర్శన. తెలంగాణ కళా ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. 8న 7 ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రాజెక్టులు, ఏఐ సిటీకి భూమిపూజ, 130 కొత్త మీ సేవా కేంద్రాలు, స్పోర్ట్స్ యూనివర్సిటీకి శంకుస్థాపన చేయడంతో పాటు కళా ప్రదర్శనలు, సాంస్కృతిక వేడుకలు నిర్వహించనున్నారు. చివరి రోజు 9న లక్షలాది మంది మహిళా శక్తి సభ్యుల సమక్షంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరిస్తారు. ట్యాంక్ బండ్ మీద డ్రోన్ షో, ఫైర్ వర్క్, ఆర్ట్ గ్యాలరీ, వివిధ స్టాళ్ల ఏర్పాటుతో ముగింపు వేడుకలు ఉంటాయి.

## కేంద్ర ఓబీసీలో 40 కులాల చేర్పుకు బీసీ కమిషన్ తీర్మానం


మొదటి పేజీ తరువాయి



విచారణలలో వచ్చిన వినతులను కమిషన్ ఖైరతాబాదులోని కార్యాలయంలో సమీక్షించి, ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర బీసీ జాబితాలో 130 కులాలు ఉండగా, కేంద్ర ఓబీసీ జాబితాలో రాష్ట్రానికి చెందిన 90 కులాలు మాత్రమే ఉన్నాయి. కేంద్ర ఓబీసీ జాబితాలో చేర్చని 40 కులాలను కేంద్ర జాబితాలో కలిపేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇదివరకే ప్రతిపాదనలు పంపినప్పటికీ, ఇంతవరకు కేంద్ర ప్రభుత్వం ఎలాంటి ఉత్తర్వులు జారీ చేయలేదు. తొలి విడతలో అక్టోబరు 28 నుంచి నవంబరు 2 వరకు, రెండవ విడతలో నవంబరు 18 నుంచి 26వతేదీ వరకు బీసీ కమిషన్ బహిరంగ విచారణ జరిపిన విషయం తెలిసిందే. దొమ్మర, పిచ్చకుంట్ల, బుడబుక్కల, తమ్మలి తదితర కులాల పేర్లలో మార్పులను కోరుతూ వచ్చిన వినతుల పట్ల బీసీ కమిషన్ సానుకూలంగా స్పందించింది. బీసీ కమిషన్ ఈ విషయంలో ప్రజాభిప్రాయ సేకరణ తరువాత ప్రభుత్వానికి తమ సిఫారసులు అందించాలని నిర్ణయించింది. ఈ విషయంలో ప్రజాభిప్రాయాలు కోరుతూ కమిషన్ ఒక నోటిఫికేషన్ జారీ చేసి నెల రోజుల పాటు ప్రజల నుంచి అభిప్రాయాలను స్వీకరించనుంది. ఇంకా వివిధ అంశాల పై తగు పరిశీలనలు చేసి ప్రభుత్వానికి నివేదించాలని బీసీ కమిషన్ నిర్ణయించింది. అంతకుముందు బీసీ వెల్ఫేర్ శాఖ సెక్రెటరీ ఇ. శ్రీధర్, ఐఏఎస్ కమిషన్ కార్యాలయంలో ఛైర్మన్,సభ్యులతో భేటీ అయి వివిధ అంశాలు చర్చించారు. కమిషన్ సమావేశం అనంతరం అక్బరుద్దీన్ నేతృత్వంలో ఎం.ఐ.ఎం ప్రజాప్రతినిధుల బృందం కమిషన్ తో భేటీ అయి ముస్లింలలో వెనుకబడిన తరగతుల రిజర్వేషన్ల పెంపు అంశాలపై వినతి పత్రం సమర్పించారు.

## రెండు మెడికల్ కాలేజీల ఆస్తులను అటాచ్ చేసిన ఈడీ

మొదటి పేజీ తరువాయి




ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్, ఎంఎన్ఆర్ మెడికల్ కాలేజీలకు చెందిన రూ.5.34 కోట్ల మేరకు ఆస్తులను ఈడీ తాత్కాలికంగా అటాచ్ చేసింది. పీజీ నీట్‌లో అత్యధిక మార్కులు వచ్చిన విద్యార్థులు మేనేజ్‌మెంట్ కోటాలోని పీజీ సీట్లను తరచూ బ్లాక్ చేస్తున్నారంటూ వరంగల్ జిల్లా మట్వాడ పోలీస్ స్టేషన్లో కాళోజీ నారాయణరావు వర్శిటీ రిజిస్ట్రార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు నమోదైన ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈడీ దర్యాప్తు ప్రారంభించింది.

ఈడీ దర్యాప్తులో ఆ విద్యార్థుల్లో కొందరు తాము మేనేజ్‌మెంట్ కోటా కింద పీజీ సీటు కోసం దరఖాస్తే చేసుకోలేదని వెల్లడించారు. కొన్ని ప్రైవేట్ మెడికల్ కాలేజీలు కన్సల్టెంట్లు, మధ్యవర్తులతో కుమ్మక్కై పీజీ నీట్‌లో అత్యధిక మార్కులు సాధించిన కొందరు విద్యార్థుల సర్టిఫికెట్లను వినియోగించి మేనేజ్‌మెంట్ కోటా సీట్లను బ్లాక్ చేసినట్లుగా ఈడీ దర్యాప్తులో వెల్లడైంది. దీంతో ఈ కేసుకు సంబంధించి చల్మెడ ఆనందరావు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెసకు సంబంధించి రూ. 3.33 కోట్లు, ఎంఎన్ఆర్ మెడికల్ కాలేజీకి సంబంధించి రూ. 2.01 కోట్ల మేరకు ఆయా కాలేజీల బ్యాంకు ఖాతాల్లో ఉన్న బ్యాలెన్స్‌ను ఈడీ తాత్కాలికంగా అటాచ్ చేసింది.

## ప్రభుత్వరంగ సంస్థల, సొసైటీల ఉద్యోగులకు శుభవార్త

హైదరాబాద్, నవంబర్ 29 (తీన్మార్ న్యూస్): అన్ని ప్రభుత్వ రంగ సంస్థలు, సొసైటీలు, యూనివర్సిటీల ఉద్యోగులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లతో సమానంగా ప్రభుత్వ రంగ సంస్థలు, సహకార సొసైటీలు, యూనివర్సిటీ ఉద్యోగులకు మధ్యంతర భృతి - ఐఆర్ (ఇంటీరిమ్ రిలీఫ్) ఇవ్వాలని ప్రభుత్వ నిర్ణయం. దీంతో అన్ని వర్గాల ప్రభుత్వ ఉద్యోగులకు మంచి జరుగుతుందని ప్రభుత్వం భావిస్తోంది. ప్రస్తుతం ఉద్యోగులకు అందుతున్న మూల వేతనం పై 5 శాతం మధ్యంతర భృతి మంజూరు చేస్తూ తెలంగాణ ఆర్థిక శాఖ ఉత్తర్వులు జారీ చేసింది.

## కాంగ్రెస్ ప్రభుత్వం పై ఎమ్మెల్యే కేటీఆర్ కీలక వ్యాఖ్యలు

మొదటి పేజీ తరువాయి

కార్యక్రమంలో కేటీఆర్ పాల్గొని మాట్లాడారు. ప్రజలకు కష్టమొస్తే తెలంగాణ భవన్ గుర్తొస్తుందని అన్నారు. సమైక్యాంధ్ర సంచులు మోసిన తెలంగాణ ద్రోహి రేవంత్ రెడ్డి అని ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఇప్పటికే తెలంగాణ అస్తిత్వంపై సీఎం రేవంత్ రెడ్డి దాడి మొదలెట్టాడని కీలక వ్యాఖ్యలు చేశారు. ఉద్యమ సమయంలో కూడా ఇలాగే ధర్నాలు చేస్తున్నా తెలంగాణ బిడ్డలపై గన్ను ఎక్కు పెట్టాడని గుర్తుచేశారు. చరిత్ర చదవకుండా భవిష్యత్‌ను నిర్మించలేమని తెలిపారు. తెలంగాణ ప్రజల కోసం మరొక్కసారి దీక్ష చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ఆత్మగౌరవం.. అస్తిత్వం.. అస్మిత ప్రమాదంలో పడుతున్నప్పుడు తెలంగాణ సమాజాన్ని జాగృతం చేయకపోతే తప్పు చేసినవాళ్లవుతామని అభిప్రాయపడ్డారు. కేసీఆర్ ఆనవాళ్లు కాదు తెలంగాణ ఆనవాళ్లు చెరిపేందుకు రేవంత్ రెడ్డి ప్రయత్నం చేస్తున్నాడని ఆరోపించారు. తెలంగాణ భవన్ జనతా గ్యారేజ్‌గా మారిందని అన్నారు.

## ఐటీ ఉద్యోగాల సాధనపై టి-సాట్ ప్రోగ్రామ్స్




తెలంగాణ బ్యూరో, నవంబర్ 29 (తీన్మార్ న్యూస్): తెలంగాణ నిరుద్యోగ యువతకు ఐటీ ఉద్యోగాల సాధనపై టి-సాట్ (తెలంగాణ స్కిల్ అకడమిక్ ట్రైనింగ్) నెట్వర్క్ స్పెషల్ లైవ్ ప్రోగ్రామ్స్ ఏర్పాటు చేయనుంది. తెలంగాణ ప్రభుత్వ ఐటీ శాఖ ఆధ్వర్యంలో ఐటీ ఉద్యోగుల కోసం వీఎల్ఎస్ఐ అవేర్నెస్ ప్రోగ్రాం పేరిట ఐదు నెలల పాటు ప్రత్యేక ప్రత్యక్ష ప్రసార కార్యక్రమాలుంటాయని టీ-సాట్ సీఈవో వేణుగోపాల్ రెడ్డి వెల్లడించారు. ఈ మేరకు ఆయన శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. పీవీసీ, టీఏఎస్కే, ఏఎస్ఐపీ, టి-సాట్ సంయుక్తంగా డిజైన్ చేసిన కోర్సులను ప్రత్యేక ప్రత్యక్ష ప్రసార కార్యక్రమాల ద్వార అందిస్తున్నామన్నారు. ఐటీ ఉద్యోగాల సాధనలో ప్రాధాన్యత కలిగిన సెమీ కండక్టర్ ఇండస్ట్రీ విభాగాలకు సంబంధించిన చిప్ డిజైనింగ్, ప్రొడక్షన్ కోర్సులపై ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నట్లు సీఈవో వివరించారు. ఇప్పటి వరకు విద్య, పోటీ పరీక్షలు, వృత్తి నైపుణ్యం తదితర ప్రధాన అంశాలపై అవగాహన కార్యక్రమాల ప్రసారాలు చేసిన టి-సాట్ ఐటీ ఉద్యోగాల కల్పనపైనా ప్రత్యేక ప్రసారాలు చేసేందుకు కార్యక్రమాలు రూపొందించామని తెలిపారు. ఐటీ ఉద్యోగాల్లో ప్రధాన భూమిక పోషించే చిప్ డిజైనింగ్, ప్రొడక్షన్ కోర్సుల్లో నిరుద్యోగ యువతకు ప్రత్యేక అవగాహన కల్పించాలని ఈ ప్రత్యేక ప్రసారాలు చేస్తున్నట్లు వివరించారు. రాష్ట్రంలోని ఇంజనీరింగ్ కళాశాలలకు చెందిన విద్యార్థులతో పాటు పాలిటెక్నిక్, డిగ్రీ విద్యార్థులకూ ఈ ప్రసారాలు ఉపయోగపడతాయని తెలిపారు. వీఎస్ఎస్ఐపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నవంబర్ 30వ తేదీ శనివారం ఉదయం 10 గంటలకు తెలంగాణ ఐటీ కమ్యూనికేషన్ శాఖ డిప్యూటీ సెక్రటరీ భావేశ్ మిశ్రా ప్రారంభిస్తారని చెప్పారు. ఉదయం 10 నుంచి 12 గంటల వరకు ప్రతి శనివారం టి-సాట్ నిపుణ ఛానల్ లో మరుసటి రోజు ఆదివారం సాయంత్రం విద్యా ఛానల్ లో ఏడు నుంచి ఎనిమిది గంటలకు ప్రసారమౌతాయని, ఏప్రిల్ 26వ తేదీ వరకు ఐదు నెలల పాటు ప్రసారాలు ఉంటాయని సీఈవో యువతకు సూచించారు.

## మూసీ ప్రాజెక్టుకు సాంకేతికత ఇచ్చుటకు ఇజ్రాయెల్ సంసిద్ధం

మొదటి పేజీ తరువాయి

కోరారు. డిఫెన్స్, వ్యవసాయం, నీటి వినియోగంలో ఆధునిక సాంకేతికత, నూతన పరిశోధనలు, పారిశ్రామిక అభివృద్ధిలో తోడ్పాటునందించాలని మంత్రి చేసిన అభ్యర్థనకు రువెన్ అజర్ సానుకూలంగా స్పందించారు. 200 ఎకరాల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సిటీని ఏర్పాటు చేస్తున్న విషయాన్ని శ్రీధర్ బాబు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఏఐ, సైబర్ సెక్యూరిటీ, శిక్షణనిచ్చే వారికి అత్యాధునిక శిక్షణ (ట్రెయినింగ్ టు ట్రెయినర్స్)లో మద్దతు ఇవ్వాలని ఆయన కోరారు. వ్యర్థ జలాల పునర్వినియోగ సాంకేతికతలో తమకు సహకరించాలని శ్రీధర్ బాబు కోరారు. రాష్ట్రంలో యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేసామని ఇజ్రాయెల్ దేశం ఏ పరిశ్రమ పెట్టడానికి ముందుకొచ్చినా నైపుణ్యం కలిగిన మానవ వనరులు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. నూతన పరిజ్ఞానం, పరిశ్రమల ఏర్పాటులో సాయపడితే ఇక్కడి నుంచే ఉత్పత్తులను ప్రపంచ దేశాలకు ఎగుమతి చేసుకోవచ్చని సూచించారు. డిఫెన్స్, ఏరో స్పేస్‌లో స్టార్టప్ సంస్థలకు టెక్నాలజీ సమకూర్చి ముందుకు నడపాలని శ్రీధర్ బాబు కోరారు. మౌలిక వసతుల నిర్మాణంలో రెండు దేశాలు సహకరించుకోవాలని ఇజ్రాయెల్ రాయబారి ప్రతిపాదనకు ఆయన ఆమోదం తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, శ్రీధర్ బాబులు తమ దేశాన్ని సందర్శించాలని రాయబారి రువెన్ ఆహ్వానం పలికారు.

## రామప్ప, సోమశిల పర్యాటక అభివృద్ధికి రూ.141.84 కోట్లు

మొదటి పేజీ తరువాయి

క్యాపిటల్ ఇన్వెస్టమెంట్) పథకం కింద ఈ నిధులను మంజూరు చేసినట్టు వెల్లడించారు. పర్యాటక ప్రాంతాలను అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేసేందుకు దేశ వ్యాప్తంగా 40 ప్రాజెక్టులను ఎంపిక చేసిన కేంద్రం సాస్కి కింద రూ.3,295.76 కోట్ల నిధులను మంజూరు చేసింది. 50 ఏళ్ల కాల వ్యవధితో వడ్డీరహిత రుణం రూపంలో కేంద్రం ఈ నిధులను రాష్ట్ర ప్రభుత్వాలకు నిధులు విడుదల చేస్తుంది. ఇందులో భాగంగా రామప్ప రీజియన్ సస్టైయినబుల్ టూరిజం సర్క్యూట్ ప్రాజెక్టుకు రూ.73.74 కోట్లు, సోమశిల వెల్‌నెస్, స్పిరిచ్యువల్ రిట్రీట్ నల్లమల ప్రాజెక్టుకు రూ.68.10 కోట్లు కలిపి రూ.141.84 కోట్లను కేంద్రం రాష్ట్రానికి కేటాయించింది. అలాగే ఆంధ్రప్రదేశ్‌లోని గండికోటకు రూ.77.91 కోట్లు, అఖండ గోదావరి, రాజమహేంద్రవరం ప్రాజెక్టుకు రూ.94.44 కోట్లు కేటాయించింది. కాగా, సద్వేశ్ దర్శన్, ప్రసాద్, స్వదేశ్ దర్శన్ 2.0 తదితర పథకాల కింద రాష్ట్రంలోని వివిధ పర్యాటక ప్రాంతాలను కేంద్రం అభివృద్ధి చేసిందని కిషన్ రెడ్డి ఈ సందర్భంగా పేర్కొన్నారు.

తీన్మార్
తెలుగు దినపత్రిక

## పశ్చిమాసియాకు 'శాంతి' ఊపిరి

ఏడాదికి పైగా యుద్ధంతో ఛిన్నాభిన్నమవుతున్న పశ్చిమాసియాలో మళ్లీ శాంతి, స్థిరత్వం నెలకొంటాయన్న ఆశ కలుగుతోంది. ఇజ్రాయెల్ హెజ్‌బొల్లాల మధ్య కాల్పుల విరమణకు తాత్కాలిక ఒప్పందం కుదరడం చెప్పుకోదగిన పరిణామం. ఈ ఒప్పందం బుధవారం తెల్లవారు జాము నుంచి అమలు లోకి వచ్చింది. దీంతో పశ్చిమాసియా కాస్త ఊపిరి పీల్చుకుంటోంది. ఇజ్రాయెల్ దాడులు నిలిచిపోవడంతో లెబనాన్ రాజధాని బీరుట్‌లో సంబరాలు చేసుకుంటున్నారు. ఇప్పటి వరకు ఇజ్రాయెల్ జరిపిన దాడులతో లెబనాన్‌లో సుమారు 12 లక్షల మంది నిరాశ్రయులయ్యారు. తమ ఇళ్లు వాకిలి విడిచిపెట్టి ఇతర ప్రాంతాలకు తరలివెళ్లారు. వారంతా తిరిగి తమ నివాసాలకు చేరుకోడానికి ప్రయత్నిస్తున్నారు. అయితే దక్షిణ లెబనాన్‌లో ప్రవేశించడానికి ఇంకా అనుకూల పరిస్థితులు ఏర్పడలేదు. దక్షిణ లెబనాన్‌లో అనేక ప్రాంతాలను ఖాళీ చేయాలని గతంలో ఇజ్రాయెల్ ఆదేశాలు జారీ చేసింది. ఈ ఆదేశాలు ఇంకా అమలులో ఉన్నాయని ఇజ్రాయెల్ అరబిక్ మిలిటరీ చెబుతోంది. కానీ ఈ హెచ్చరికలను నిర్వాసితులు పట్టించుకోవడం లేదు. టైర్, పరిసర గ్రామాలకు అనేక మంది తిరిగి రావడం ప్రారంభమైంది. ఇజ్రాయెల్ హెజ్‌బొల్లా మధ్య గత ఏడాది అక్టోబర్ నుంచి సాగుతున్న పోరాటంతో ప్రాణ నష్టమే కాదు, ఆస్తుల నష్టం కూడా అపారంగా సంభవించింది. ఈ పోరులో 4 వేలకు పైగా మృతి చెందగా, వీరిలో 3823 మంది లెబనాన్ వాసులే ఉన్నారు. అదీ కూడా సామాన్య పౌరులే ఎక్కువగా ప్రాణాలు కోల్పోయారు. ఇజ్రాయెల్‌లో 47 మంది సాధారణ పౌరులు మృతి చెందగా, 80 మందికి పైగా ఇజ్రాయెల్ సైనికులు మృతి చెందారు. హెజ్‌బొల్లా మిలిటెంట్లనే లక్ష్యంగా చేసుకుని ఇజ్రాయెల్ దాడులు ముమ్మరం చేసినప్పటికీ, లెబనాన్‌లో ఆస్తి నష్టం 850 కోట్ల డాలర్ల వరకు సంభవించింది. దాదాపు లక్ష ఇళ్లు ధ్వంసమయ్యాయి. అటు ఇజ్రాయెల్‌లోనూ దాదాపు 5683 ఎకరాల మేర పంటలు, చెట్లు అగ్నికి బూడిదయ్యాయి. లెబనాన్‌లో 12 లక్షల మంది, ఇజ్రాయెల్‌లో 46,500 మంది తమ ప్రాణాలు కాపాడుకోడానికి ఇళ్లను వదిలి వెళ్లి సురక్షిత ప్రాంతా ల్లో తలదాచుకోవలసి వచ్చింది. లెబనాన్‌లో ఇజ్రాయెల్ బలగాలు సుమారు 14 వేల దాడులు చేయగా, ఇజ్రాయెల్‌పై హెజ్‌బొల్లా 2 వేలకు పైగా దాడులు చేసింది. అయితే గాజాపై ఇజ్రాయెల్ దాడులు మాత్రం ఆగేటట్టు లేదు. ఇప్పటి వరకు గాజాలో ఇజ్రాయెల్ దాడుల వల్ల 44 వేల మంది ప్రాణాలు కోల్పోగా, మరో 1.04 లక్షల మంది క్షతగాత్రులయ్యారు. మృతుల్లో 70% మంది మహిళలు, చిన్నారులు ఉన్నారు. ఇజ్రాయెల్ హమాస్ మధ్య యుద్ధం గాజాలో మారణకాండకు కారణమైంది. అమానవీయ చర్యలతో పాటు, ఆకలిచావులు వంటి యుద్ధ నేరాలకు ఇజ్రాయెల్ పాల్పడినట్టు అంతర్జాతీయ క్రిమినల్ కోర్టు (ఐసిసి) గుర్తించింది. అందుకనే ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు, రక్షణ మంత్రి యోవ్ గల్లాంట్‌పై అరెస్ట్ వారంట్ జారీ చేసింది. ఈ అరెస్ట్ వారంట్‌ను రద్దు చేయాలని కోరుతూ ఇజ్రాయెల్ ఐసిసిని ఆశ్రయించింది. న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేసింది. అయినా నెతన్యాహులో పశ్చాత్తాపం అన్నది కనిపించడం లేదు. పైగా ఐసిసినే బెదిరించేలా వ్యాఖ్యలు చేస్తున్నారు. తమ అభ్యర్థనను కోర్టు తిరస్కరిస్తే ఐసిసి తమకు వ్యతిరేకంగా ఎంత పక్షపాతంతో వ్యవహరిస్తుందో అమెరికాతో సహా తమ మిత్రదేశాకు తెలుస్తోందని వ్యాఖ్యానించడం గమనార్హం. ఇదిలా ఉండగా, లెబనాన్, ఇజ్రాయెల్ సరిహద్దుల్లో ఇజ్రాయెల్ సేనలు, హెజ్‌బొల్లా మూకల మధ్య పరస్పర దాడులు ఇక జరగకుండా తాజాగా తాత్కాలిక సంధి కుదిర్చామని, ఇది శాశ్వత విరమణకు నాంది పలుకుతుందన్న ఆశాభావాన్ని అమెరికా వెలిబుచ్చింది. యుద్ధాలతో ఎవరికీ భద్రత ఉండబోదని అమెరికా నీతి సూత్రాలు వల్లించడం రొయ్యల మొలతాడు కట్టుకున్న పిల్లి మంత్రాలు వల్లించినట్టు అవుతుంది. గత ఏడాది కాలంలో ఇజ్రాయెల్ పోరుకు ఇంధనంగా దాదాపు 1800 కోట్ల డాలర్లను అమెరికా సమకూర్చడం దేనికోసమో అమెరికాయే సమాధానం చెప్పాల్సి ఉంది. అంతేకాదు గాజాపై దాడులు ముమ్మరం అయ్యాక బైడెన్ యంత్రాంగం యుద్ధ విరమణకు రాజీప్రయత్నాలు చేయలేదు సరికదా ఒక ఆయుధ వ్యాపారి పాత్ర వహించింది. దాదాపు వంద ఆయుధ ఒప్పందాలను కుదుర్చుకున్నట్టు వెల్లడైంది. మరోవైపు రష్యా ఉక్రెయిన్‌ల మధ్య యుద్ధం తీవ్ర ఉద్రిక్తతలకు దారి తీస్తున్నా నివారించడానికి అమెరికా ఎలాంటి చొరవ తీసుకోవడం లేదు. పైగా ఉక్రెయిన్‌కు అండగా నిలిచి యుద్ధాన్ని రావణకాష్ఠంలా మారుస్తోంది. మరికొన్నిరోజుల్లో అధికార పీఠం నుంచి వైదొలగుతున్న సమయంలో బైడెన్ ప్రభుత్వం కీవ్‌కు మరింత ఆయుధ సాయం అందించడానికి సిద్ధమవుతోంది. ట్రంప్ అధికారం చేపట్టక ముందే ఉక్రెయిన్‌ను బలోపేతం చేయాలన్న నిశ్చయంతో బైడెన్ ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు. ట్రంప్ అధికారం చేపడితే ఉక్రెయిన్‌కు ఎలాంటి సాయం అందకపోవచ్చని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ఇటీవల భయాన్ని వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో దాదాపు 725 మిలియన్ డాలర్ల విలువైన ఆయుధాలను ఉక్రెయిన్‌కు అందించడానికి అమెరికా ప్రస్తుత ప్రభుత్వం సిద్ధమైంది. ఈ ప్యాకేజీలో ల్యాండ్‌మైన్స్, డ్రోన్లు, స్టింగర్ క్షిపణులతోపాటు హైమొబిలిటీ ఆర్టిలరీ రాకెట్ సిస్టమ్స్‌ను అందించనున్నట్టు తెలుస్తోంది. ఇప్పటికే అమెరికా తన ఆయుధ నిల్వల కేంద్రంలో ఆయుధాలను, మందుపాతరలను ఉక్రెయిన్‌కు భారీగానే అందించింది. ఈ విధమైన పక్షపాత వైఖరితో యుద్ధాలను ఎగదోయడం కన్నా పశ్చిమాసియాలో శాంతిస్థాపనకు ప్రయత్నించే బాధ్యత అమెరికాదే.

# ఆంధ్ర నాయకులను ఎదిరించి కె.సి.ఆర్ తెలంగాణ సాధించారు

**- దీక్ష దివాస్ సాక్షిగా కె.సి.ఆర్ ప్రజల పక్షాన పోరాడాలి**

**- రైతులను నట్టేట ముంచినందుకా పండుగ సంబరాలు**

**- మాజీ మంత్రి సింగిరెడ్డి.నిరంజన్ రెడ్డి**



వనపర్తి, నవంబర్ 29 (తీన్మార్ న్యూస్): బి.ఆర్.ఎస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ కె.టి.ఆర్ పిలుపు మేరకు శుక్రవారం దీక్షాదివాస్ కార్యక్రమం జిల్లా పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశములో మొదట తెలుగుతల్లికి పూలమాలలు సమర్పించి అమరవీరుల స్థూపానికి ఘనంగా నివాళులు అర్పించి 2నిముషాలు మౌనం పాటించారు. అనంతరం కె.సి.ఆర్ కటౌట్ కు పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం ఉద్యమకాలం నాటి స్మృతులను గుర్తు చేసుకుంటూ పలువురు ఉద్యమకారులు ప్రసంగించారు. ఈ సమావేశములో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి గారు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చావు నోట్లో తలకాయపెట్టి తెలంగాణ సాధించారని అన్నారు. సుదీర్ఘ ఉద్యమములో కె.సి.ఆర్ చేపట్టిన దీక్షదివాస్ తెలంగాణ సకల జనులను ఏకం చేసిందని అన్నారు. దీక్షా దివాస్ మరోసారి తెలంగాణ వ్యతిరేక శక్తులను అరికట్టేందుకు చేయాల్సిన పరిస్థితి మరోసారి వచ్చిందని అన్నారు. 14ఏండ్ల సుదీర్ఘ పోరాటం మరియు 10ఏండ్ల అధికారంలో కె.సి.ఆర్ సంక్షేమ పథకాలలో రాష్ట్రాన్ని అగ్రభాగాన నిలిపారని అన్నారు. అబద్ధపు వాగ్దానాలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఇప్పటికీ ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు చేయలేక కె.సి.ఆర్ గారిని నిత్యం తిడుతూ



కె.సి.ఆర్ రాష్ట్రాన్ని అప్పుల పాలు జేసిందని ప్రచారం చేస్తోందని వాస్తవంగా కె.సి.ఆర్ అధికారం కోల్పోయేనాటికి కేవలం 88వేల కోట్ల అప్పు మాత్రమే ఉన్నదని మరి కాంగ్రెస్ పార్టీ వచ్చిన 11నేలల్లో 85వేల కోట్ల అప్పుజేసిందని అన్నారు. కె.సి.ఆర్ రాష్ట్ర సంపద సృష్టించి ప్రజల మనసు తెలుసుకొని అనేక సంక్షేమ పథకాలు రైతు బంధు,రైతు భీమా,రైతు రుణ మాఫీ వంటి కార్యక్రమాలు చేపట్టడంతో పాటు నూతన ప్రాజెక్టులకు రూపకల్పన చేసిందని అన్నారు. కె.సి.ఆర్ ప్రభుత్వం రైతులకు 72వేల 815కోట్లు రైతు బంధు,రైతు భీమా 5వేల కోట్లు,55నుండి 60వేల కోట్లు కరెంట్ సబ్సిడీ ఇచ్చారు. మిషన్ భగీరథ 46వేల చెరువులను మరమ్మతు చేయడం జరిగింది,46వేల కోట్లతో ఇంటింటికీ మంచినీటి పథకం తీసుకొచ్చారు. దేశములో చిన్న రాష్ట్రంలో 33 జిల్లాలు ఏర్పాటు చారిత్రాత్మక ఘట్టం అని అన్నారు. రైతులను కె.సి.ఆర్ రాజును చేశాడు కాంగ్రెస్ మాత్రం రైతులకు ఇచ్చిన హామీలు రైతు బంధు,రైతు భీమా, రైతు రుణ మాఫీ, ధాన్యంపై బోనస్ ఎగ్గొట్టి నానా హరిగోస పెడుతుందని రైతులకు ఇచ్చే రైతు బంధు 7200కోట్లు వాళ్ళ కాంట్రాక్టర్లకు ఇచ్చిందని దుయ్యబట్టారు. జూపల్లి గోడమీది పిల్లిలా వ్యవహరిస్తున్నారని ఈ జిల్లాకు మంత్రిగా ఇంకొకరు క్యాబినెట్ ర్యాంక్ ఉన్న నాయకులు మిగిలిపోయిన పాలమూరు రంగారెడ్డి పూర్తి చేయలేకపోతున్నారు కానీ కె.సి.ఆర్ దయతో మంత్రి పదవి ఎలగబెట్టి పదవి పోయిన తర్వాత కూడా అన్ని వసతులు పొంది కె.సి.ఆర్ గారిని విమర్శించడం సిగ్గుచేటని అన్నారు. పాలమూరు రంగారెడ్డి పూర్తి అయితే 2లక్షల ఎకరాలకు సాగు నీరు అందించవచ్చని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో పెండింగ్లో ఆన్న కల్వకుర్తి ఎత్తిపోతల పథకం 4వేల కోట్ల రూపాయలు వెచ్చించి పూర్తి చేసింది కె.సి.ఆర్ అని అదేవిధంగా నార్లాపూర్, యేదుల,ఉద్దండపూర్ ఎత్తిపోతల పథకాలలో టన్నెల్స్,మోటార్స్ ఇచ్చి పూర్తి చేస్తే కాంగ్రెస్ వారికి సాగు నీరు ఇవ్వడానికి చేతకాలేదని అన్నారు. ప్రజలను అబద్ధాల మత్తులో ముంచి ఓట్లు వేయించుకొని ప్రజలకు ఇచ్చిన సంక్షేమ పథకాలు గాలికి వదిలేసింది అని అన్నారు. కె.సి.ఆర్ గారు 1లక్ష 63వేల ఉద్యోగాలు ఇచ్చారని మరో 46వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇచ్చి పూర్తి చేస్తే కాంగ్రెస్ మేము ఇచ్చామని అబద్ధాలు చెబుతున్నారని అన్నారు.



ఏడాదికి 3లక్షల కోట్ల అధాయముతో అప్పుజెపితే కాంగ్రెస్ ప్రభుత్వం పాత 88వేల కోట్ల అప్పుతో కలుపుకుని 4లక్షల 26వేల కోట్ల అప్పు ప్రజల నెత్తిపై మోపిందని విమర్శించారు. రాష్ట్రములో 1027గురుకుల పాఠశాలలు కె.సి.ఆర్ గారు నాన్యవంతమైన విద్యను అందించినారని నేడు విద్యార్థులకు సౌకర్యాలు లేక ఫుడ్ పాయిజన్ బారినపడి మరణిస్తుంటే పట్టించుకొనే నాథుడే లేడని అన్నారు. కాబట్టి కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నెరవేర్చే దాకా మరో దీక్షా దివాస్ స్ఫూర్తితో నిర్మాణాత్మక ప్రతిపక్షంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర.జిల్లా నాయకులతో పాటు ప్రజాప్రతినిధులు అన్ని మండలాల పార్టీ అధ్యక్షులు,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి ఉత్తమ్

**స్థానిక ఎన్నికలకు త్వరలో సిద్ధం కాండి**

**10,15 రోజులలో రుణమాఫీ పూర్తి చేస్తాం**

**మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి**



నేరేడుచర్ల, నవంబర్ 29 (తీన్మార్ న్యూస్): సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలం దూపాడు గ్రామంలో 26 కోట్లతో చేపడుతున్న, మరియు నేరేడుచర్ల మార్కెట్ యాడ్ అమృత పథకం 11 కోట్లు మంచినీటి సరఫరా శంకుస్థాపన రహదారి పనులకు మరియు హుజూర్నగర్ నియోజకవర్గం గరిడేపల్లి నేరేడుచర్ల పాలకీడు మండలాలను పలు అభివృద్ధి పనులు శంకుస్థాపన చేశారు ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ అనంతరం రాష్ట్ర నీటి పారుదల పౌరసరపరల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ ఫిబ్రవరి నెలలో స్థానిక సంస్థల పంచాయతీ ఎన్నికలకు కార్యకర్తలు అంతా సిద్ధం కావాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. రైతులకు రుణమాఫీ పూర్తి చేస్తామని రైతులకు భరోసా ఇస్తామని అన్నారు జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో హుజూర్నగర్ నియోజకవర్గం లో అన్ని స్థానాల్లో క్లీన్స్వీప్ చేయాలని అన్నారు. హుజూర్నగర్ సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తానని ఏడు సార్లు ఒకే ప్రాంతం నుంచి గెలిచిన హుజూర్నగర్ నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా రుణపడి ఉంటానని అన్నారు. ఈ సభను ఉద్దేశించి పాలకీడు మండల నాయకులు ఎన్ వి సుబ్బారావు, మాట్లాడుతూ 2009లో హుజూర్నగర్ నియోజకవర్గం కావడమే మనం చేసుకున్న అదృష్టం అని అన్నారు 2009 నుంచి 2014 వరకు మధ్యకాలంలో మంత్రి నేరేడుచర్ల నుండి జాన్పాడు దర్గా వరకు డబల్ రోడ్డు వేయించారని. జాన్ పహాడ్ సబ్ స్టేషన్, దర్శించర్ల సబ్ స్టేషన్, చరిత్రలో నిలిచిపోయే విధంగా నిర్మాణాలు చేపట్టినారని ఈ సంవత్సర కాలంలోనే మన పాలకీడు మండలానికి 100 కోట్ల రూపాయలు శాంక్షన్ చేసినందుకు గరిడేపల్లి అభివృద్ధి పదంలో నడిపిస్తున్నందుకు మంత్రికి రుణపడి ఉంటానని పలువురు నాయకులు తెలియజేశారు ఆయన అన్నారు. ఈ కార్యక్రమానికి సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందులాల్ పవర్, ఆర్డిఓ శ్రీనివాసులు, ఆర్ ఎన్ బి ఏ ఈ ఈ సీతారామయ్య నేరేడుచర్ల మండల పార్టీ అధ్యక్షుడు కొనతం చిన్న వెంకటరెడ్డి, మార్కెట్ చైర్మన్ నరసింహా రజిత, మున్సిపల్ చైర్మన్ ప్రకాష్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సందీప్ రెడ్డి, వైస్ చైర్మన్ సరితా సైదిరెడ్డి, కౌన్సిలర్లు మార్కెట్ వైస్ చైర్మన్ తాళ్ల సురేష్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కార్యకర్తలు మహిళలు యూత్ లీడర్లు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి





**ఎంఈఓ ఇంజమూరి కాటయ్య**

పాలకవీడు, నవంబర్ 29 (తీన్మార్ న్యూస్): ప్రభుత్వ పాఠశాలలోని ప్రతి విద్యార్థికి నాణ్యమైన, రుచికరమైన భోజనము అందించాలని స్థానిక ఎంఈఓ ఇంజమూరి కాటయ్య అన్నారు పాలకీడు మండలంలోని మూసి ఒడ్డు సింగారం ప్రాథమిక పాఠశాలను ఆయన శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మధ్యాహ్న భోజనం గురించి ఆరా తీశారు. ఆయా వివరాలను విద్యార్థులను అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. దీంతోపాటుగా పాఠశాలలోని పరిసరాలను, విద్యార్థుల, ఉపాధ్యాయుల హాజరు పట్టికను పరిశీలించారు. ఉపాధ్యాయుల బోధనా విధానాన్ని పరిశీలించారు. అనంతరం ఉపాధ్యాయులకు మధ్యాహ్నం భోజనం, పాఠశాల పరిసరాలు, బోధించే విధానము వంటి పలు రకాల అంశాలపై ఆయన సూచనలు చేశారు

# కన్నుల పండుగగా విజయోత్సవ ర్యాలీ

**ర్యాలీ ప్రారంభించిన రాష్ట్ర మంత్రి అనసూయ సీతక్క**




ములుగు జిల్లా, నవంబర్ 29 (తీన్మార్ న్యూస్): ప్రజా పాలన విజయోత్సవాల కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ములుగు జిల్లా కేంద్రంలో నిర్వహించిన ర్యాలీ కన్నుల పండుగ కొనసాగింది. రాష్ట్ర పంచాయితి రాజ్ గ్రామీణ అభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ర్యాలీని ప్రారంభించగా జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్, అదనపు కలెక్టర్లు సిహెచ్. మహేందర్ జి, సంపత్ రావు, ఆర్డీవో వెంకటేష్ పాల్గొన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి డ్వాక్రా మహిళలు, వైద్య శాఖకు చెందిన అధికారులు, జిల్లాలో ప్రభుత్వ ఉద్యోగులు పొందిన సిబ్బంది ర్యాలీలో పాల్గొనగా, ప్రభుత్వ కళాశాల నుండి





డిఎల్ఆర్ ఫంక్షన్ హాల్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో కళాకారులు ప్రభుత్వ పథకాలను వివరిస్తూ కళా ప్రదర్శన చేయడం పలువురిని ఆకట్టుకుంది. జిల్లాలోని వివిధ శాఖల చెందిన అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మానసిక ఆరోగ్య అవగాహన కార్యక్రమం



కంటేశ్వర్ :సూర్య హెల్త్ ఆర్గనైజషన్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో మానసిక ఆరోగ్య అవగాహన కార్యక్రమం గవర్నమెంట్ హై స్కూల్, శంకర్ భవన్, కోటగల్లి లో నిర్వచించారు. ఈ కార్యక్రమము డా.రవితేజ ఇన్నమురి (జిల్లా మానసిక వైద్య నిపుణులు) స్ట్రెస్ మేనేజ్మెంట్, విషయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. డాక్టర్ రవితేజ మాట్లాడుతూ.. విద్యార్థినులకు తగిన జాగ్రత్తలు తీసుకుంటారని ఉద్దేశంతో అలాగే విద్యార్థుల్లో ఉండే భయాందోళనలు తొలగించి మంచి ఉత్తీర్ణత సాధించి జీవితంలో ఉన్నత శిఖరాలను చేరుకోవాలని సదుద్దేశంతో అవగాహన కల్పించడం జరిగింది అని తెలిపారు. అదేవిధంగా విద్యార్థులకు పరీక్షల సమయంలో ఒత్తిడిని జయించడం కోపాన్ని అధిగమించడం మానసికంగా ఎలా దృఢంగా ఉండాలి అనే విషయాలపట్ల మానసిక ఒత్తిడిని జయించడానికి పద్ధతులను విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం స్కూల్ హెచ్ ఎం మల్లేష్, స్కూల్ సిబ్బంది 127 మంది విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది, మరియు సంస్థ ఫీల్డ్ కోఆర్డినేటర్ వినోద్ కుమార్, మొదలగువారు ఈయొక్క అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నాటి త్యాగ ఫలితమే నేటి తెలంగాణ



అమరచింత, నవంబర్ 29 (తీన్మార్ న్యూస్): అమర చింత పట్టణంలో తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో శు క్రవారంరోజు తెలంగాణ ఉద్యమకారుడు సయ్యద్ కలాం పాష దీక్ష దివస్ 15 సంవత్సరాలు పూర్తయిన సందర్భం గా రోగులకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుడు కలంపాష మాట్లాడుతూ నాటి త్యాగాల ఫలితమే నేటి తెలంగాణ 29 నవంబర్ 2009 రోజు తెలంగాణ రాష్ట్ర సమితి అధ్యక్షులు కెసిఆర్ దీక్ష దివస్ పిలుపునివ్వడంతో తెలంగా ణ తెచ్చుడో కెసిఆర్ సచ్చుడో అనే నినాదంతో యావత్ తెలంగాణ కెసిఆర్ దీక్షకు మద్దతుగా ఊరు వాడ వాడ జై తెలంగాణ నినాదంతో తెలంగాణ యువత ఏకం చేస్తూ కేసీఆర్ దీక్షకు మద్దతుగా ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా మహబూబ్ నగర్ నియోజకవర్గం మక్తల్ నియోజవర్గం జడ్చర్ల నియోజకవర్గం దేవరకద్ర నియోజకవర్గంలో ప్రతి ఊరు ప్రతి వాడలో జై తెలంగాణ జై జై తెలంగాణ, వీడెవ్వడు వాడేవ్వడు తెలంగాణ కడ్డెవడు, నా తెలంగాణ కోటి రతనాల వీణ అంటూ గోడలపై వాల్ ఫైటింగ్ గోడ రాతలు రాయుస్తూ గ్రామాలలో యువతను చైతన్య పరుస్తూ ప్రతి ఒక్కరు తెలంగాణ లక్ష్యంగా ముందు కు నడుపుతూ ప్రభుత్వ కార్యాలయాలపై ఆంధ్ర ప్రదేశ్ ఆంధ్ర అనే పదం తొలగిస్తూ TG ప్రదేశ్ రాయించడం ఏపీ ఆర్ టి సి ఏపీని తొలగిస్తూ TG RTC బస్సులపై రాయడం జరిగింది దీక్షకు మద్దతుగా విధ్వంసం సృష్టిస్తారని ముందస్తు అరెస్టులు ఉద్యమకారులేనా కలాం పా ష అరెస్టు చేయడం జరిగింది ఆత్మకూరు పోలీస్ స్టేషన్ వారంపాటు నిర్బంధించి బైండోవర్ చేయడం జరిగింది నాటి అరెస్టుల ఫలితమే నేటి తెలంగాణ నేటికి 15 సంవత్సరాల పూర్తయిన సందర్భంగా అలనాటి స్మృతులను గుర్తుంచుకుంటూ నాటి త్యాగాల ఫలితమే నేటి తెలంగాణ అని ఉద్యమ సహచరులకు మిఠాయి పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో సర్దార్ శివన్న అలీ తదితరులు పాల్గొన్నారు

# అయ్యప్ప నామస్మరణంతో మారుమోగిన ఆత్మకూర్





ఆత్మకూరు, నవంబర్ 29 (తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా ఆత్మకూరు పట్టణ కేంద్రంలోని పట్టణ పెద్దలు సుదర్శన్ శెట్టి స్వగృహంలో అయ్యప్ప స్వాముల మహా పడిపూజ కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి పూజా కార్యక్రమంలో మదనాపురం గోపాలకృష్ణ గురుస్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమం నిర్వహించారు. గాన మధుర కంఠస్వరంతో అయ్యప్ప స్వామి పాటలు పాడుతూ భక్తి భజనలతో అయ్యప్ప స్వాములను భక్తులను అలంకరించిన తెలంగాణ రాష్ట్ర కల్లుగీత సెల్ చైర్మన్ కేశం నాగరాజు గౌడ్ గురుస్వామి. అనంతరం కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో మెకానిక్ శ్రీను గురు స్వామి గోవర్ధన్ గురుస్వామి అనిల్ గురు లక్ష్మణ్ గురు స్వామి జిన్నారం శ్రీను గురుస్వామి రఘు గురుస్వామి దివాకర్ గురుస్వామి ఎస్టిడి శ్రీనివాసులు గురుస్వామి పాండు గురుస్వామి గుంత శ్రీను గురుస్వామి తదితరులు పాల్గొన్నారు.

# నీటిపారుదల శాఖమాత్యుల సమీక్ష సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే

వనపర్తి, నవంబర్ 29 (తీన్మార్ న్యూస్): మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం రాష్ట్ర భారీ నీటిపారుగా శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి నేతృతంలో నిర్వహించిన ప్రత్యేక సమీక్ష సమావేశంలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పాల్గొన్నారు. ఈనెల 30 తేదీన ప్రజా పాలన విజయోత్సవాల సందర్భంగా మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన రైతు పండగ ఉత్సవాలల్లో భాగంగా ఏర్పాటు చేసిన స్టాళ్లను శుక్రవారం రాష్ట్ర నీటిపారుదల శాఖ మాత్యులు గౌరవ శ్రీ ఉత్తంకుమార్ రెడ్డి గారు, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గార్లతో పాటు వనపర్తి ఎమ్మెల్యే గౌరవ శ్రీ తూడి మేఘా రెడ్డి పాల్గొని స్థాళ్ళను సందర్శించారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నీటి పారుదల శాఖ సమీక్ష సమావేశంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి వనపర్తి నియోజకవర్గం లో నీటిపారుదల శాఖ



ఆధ్వర్యంలో చేపట్టే పలు అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన నిధులు మంజూరు చేయాలని కోరుతూ నివేదికలను సమర్పించారు.

# రామానుజన్ స్ఫూర్తితో విద్యార్థులు ఎదగాలి

**- ఎం ఈ ఓ ఇంజమూరి కాటయ్య**

**- విద్యార్థులకు మ్యాథ్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహణ**

**- గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేత**

పాలకవీడు, నవంబర్ 29 (తీన్మార్ న్యూస్): గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ ను స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులందరూ భవిష్యత్తులో అనుకున్న రంగాలలో సాధించాలని పాలకీడు ఎంఈఓ ఇంజమూరి కాటయ్య అన్నారు. శుక్రవారం మ్యాథ్స్ టాలెంట్ పరీక్షలను మండల స్థాయిలో విద్యార్థులకు స్థానిక జడ్పీహెచ్ఎస్ పాలకీడులో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థు లందరూ విద్యార్థి దశలో అభ్యసన సామర్థ్యాలను మెరుగు పరచుకొని తమ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని ఆకాంక్షించారు.



ఈ పోటీలో గెలుపొందిన అరవిందు, సింధు, దీపిక, దేహ శ్రీ, నీరజ్ లకు ప్రశంస పత్రం తో పాటు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్ సరస్వతి సైదులు, ఉపేందర్ శ్రీనివాస్ రెడ్డి, నాగేశ్వరరావు, సుభాషిని, రెహమతు, నరేష్ నర్సోజి కవిత తదితరులు పాల్గొన్నారు

# ఉపకార వేతనములకు దరఖాస్తుల ఆహ్వానము

మహబూబాబాద్ జిల్లా, నవంబర్ 29 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము రాష్ట్రంలోని అల్ప సంఖ్యాక వర్గాల వారు విదేశాలలో పై చదువుల నిమిత్తము సి.ఎం ఓవర్సీస్ స్కాలర్షిప్ పథకము ద్వార POST GRADUATE / DOCTORAL STUDIES కొరకు అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, కెనడా, సింగపూర్, జర్మనీ, న్యూజిలాండ్, జపాన్, ఫ్రాన్స్, సౌత్ కొరియ దేశాలలో చదువుటకు అర్హత గల అభ్యర్థులు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి బి. శ్రీనివాస్ రావు నేడు ఒక ప్రకటనలో తెలిపారు. 1 ఆగస్ట్ 2024 నుండి 31 డిసెంబర్ 2024 కాలంలో (ఫాల్ సీజన్) అడ్మిషన్ తీసుకున్న అర్హత కలిగిన అభ్యర్థులు www.telanganaepass cgg gov.in వెబ్ సైట్ నందు దరఖాస్తు చేసుకోవలెనని విద్యార్థుల తల్లితండ్రుల వార్షిక ఆదాయము రూ.5లక్షల లోపు ఉండవలెనని ఇట్టి పథకము క్రింద ఎంపిక చేయబడిన ప్రతి విద్యార్థికి స్కాలర్ షిప్ / ఆర్థిక సహాయము క్రింద రూ. 20,00,000/-(ఇరవై లక్షలు) రెండు విడుతలలో చెల్లించబడునని, మరియు ఒక విమాన ప్రయాణ చార్జీలు రూ.60,000/-(అరవై వేలు మించకుండా చెల్లించబడునని అన్నారు. దరఖాస్తులు ఆన్ లైన్ నందు తేది 01-12-2024 నుండి 31-12-2024 సా.5.00 గంల వరకు నమోదు చేసుకొనవలెనని ఆన్ లైన్ నందు సమర్పించిన దరఖాస్తులు మూడు జతల జిరాక్స్ పత్రాలను జిల్లా మైనారిటీస్ సంక్షేమ శాఖ కార్యాలయం,

మహబూబాబాద్ జిల్లా IDOC (కొత్త కలెక్టరేట్ భవనం, మొదటి అంతస్తు F-17 నందు తేది 20.01. 2025 సా.4.00 గం. ల వరకు సమర్పించాలని కోరారు. ఇతర పూర్తి వివరాలకు ఆన్ లైన్ వెబ్ సైట్ లేదా జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి కార్యాలయము, మహబూబాబాద్ ఫోన్ 7396691373, 9885983942 నంబర్ లను సంప్రదించగలరని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

# రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీలకు గురుకులం విద్యార్థినులు





ములుగు, నవంబర్ 29 (తీన్మార్ న్యూస్): రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీలకు ములుగు జిల్లా కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకులం విద్యార్థినులు 4 నలుగురు ఎంపికైనట్లు బాక్సింగ్ కోచ్ మామిడిపెల్లి రమేష్ తెలిపారు, అక్టోబర్ 26న హన్మకొండ D.S.A బాక్సింగ్ హాల్ లో 68వ SGFI ( స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా) ఆధ్వర్యంలో జరిగిన ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి U-19 బాక్సింగ్ పోటీలలో లక్ష్మి ప్రసన్న స్వర్ణ పతకం, మరియు ఈ నెల 16న జరిగిన U-17 బాక్సింగ్ పోటీలలో బి.అక్షయ (44కేజీలలో) స్వర్ణ పతకం, కె. కీర్తన (68కేజీలలో) స్వర్ణ పతకం, ఎస్.హర్షిత (82 కేజీలలో) స్వర్ణ పతకాలు సాధించి రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీలకు ఎంపికైనట్లు కోచ్ రమేష్ తెలిపారు. వచ్చే నెల డిసెంబర్ 2%ు%3 తేదీలలో హన్మకొండలోని కె.డి.సి ప్రక్కన ప్రభుత్వ పాఠశాల మైదానం, బాక్సింగ్ హాల్ 68వ ఎస్.జీ.ఎఫ్.ఐ (స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా) ఆధ్వర్యంలో నిర్వహించే రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీలలో వారు పాల్గొంటారని కోచ్ రమేష్ పేర్కొన్నారు. విద్యార్థినులు రాష్ట్ర స్థాయికి ఎంపిక కావటం పట్ల పాఠశాల ప్రిన్సిపాల్ నర్మదబాయ్, పి.డి త్రివేణి, పి.ఈ.టీ శ్రీలత, ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

# అనుమతులు లేని వైబ్రాంట్ అకాడమీలను మూసివేయాలి

హనుమకొండ, నవంబర్ 29 (తీన్మార్ న్యూస్): ప్రభుత్వ అనుమతి లేకుండానే అకాడమీల పేరుతో ఇంటర్మీడియట్ తరగతులు నిర్వహి స్తున్న వై బ్రాంట్, విఎంసి అకాడమీ లను మూసివేయాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) హనుమకొండ జిల్లా కార్యదర్శి డి.తిరుపతి, జిల్లా సహాయ కార్యదర్శి ఓ.చిరంజీవి హనువ ుకొండ జిల్లా ఇంటర్ విద్యాశాఖ అధికారి కార్యాలయంలో డిఐఈఓ గోపాల్ కు వినతిపత్రం అందజేశారు. హనుమకొండ నగరంలో అనుమతి లేకుండానే అకాడమీల పేర్లతో ఇంటర్మీడియట్ తరగతులు నిర్వహిస్తూ, ఇతర కాలేజీల పేర్లతో బోర్డుకు ఫార్వర్డ్ చేస్తూ ఫీజులను కడుతూ మోసం చేస్తున్న అకాడమీల పై విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవడంలో ప్రేక్షక పాత్ర వహించడం వల్లే యాజమాన్యాలు ఇష్టానుసారంగా రెచ్చిపోతున్నారని, ఫీజుల వసూలు మీద ఉన్న దృష్టి విద్యార్థుల భవిష్యత్తు మీద లేదని, యజమాన్యాలకు డబ్బులు, ర్యాంకులే తప్ప అకాడమీల గుర్తింపు మాత్రం తీసుకోవడం లేదని, అనుమతి లేని విద్యాసంస్థల్లో విద్యార్థులను చేర్పించడం వల్ల నష్టపోతారని తల్లిదండ్రులు గమనించాలని కోరారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వైబ్రేంట్, విఎంసి అకాడమీ మూసివేసి అందులో ఉ



న్న విద్యార్థులు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. సంఘటన జరిగినప్పుడే అధికారులు హడావిడి చేస్తున్నారు తర్వాత మర్చిపోతున్నారన. ప్రభుత్వ విద్యా శాఖ అధికారుల నిర్లక్ష్యం వల్లే ప్రైవేటు యజమాన్యాలు రెచ్చిపోతున్నారని తెలిపారు. ప్రభుత్వం, అధికారులు స్పందించి విద్యార్థులను, తల్లిదండ్రులను మోసం చేస్తున్న యజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని వినతి పత్రంలో కోరారు.

# ఇందిరా మహిళా శక్తి పథకం అండగా నిలుస్తుంది

**- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా, నవంబర్ 29 (తీన్మార్ న్యూస్): మహిళా మణులు ఆర్థికాభివృద్ధి సాధించేందుకు ఇందిరా మహిళా శక్తి పథకం అండగా నిలుస్తుందని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలో మహిళా సమాఖ్యలు నిర్వహిస్తున్న ఇందిరా మహిళాశక్తి క్యాంటీన్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా కాంటీన్ లో అల్పాహారం చేసి నగదు చెల్లించారు. ఈ సందర్భంగా కాంటీన్ నిర్వాహకురాలు అజ్మీర విజయను క్యాంటీన్ ఎలా నడుస్తోంది, రోజుకు ఎన్ని రూపాయలు వస్తున్నాయి, వ్యాపారం అనుకూలంగా ఉందా అని ఆరా తీశారు. అల్పాహారం లో వడ తిన్న జిల్లా కలెక్టర్ బావుంది,రుచిగా ఉందని అభినందిం చారు. నిర్వహణలో ఏమైనా సమస్యలు ఉన్నాయా, వ్యాపార అభివృద్ధికి సౌకర్యాలు కల్పించాల్సిన అవసరం ఉందా అని అడిగి తెలుసుకున్నారు. ఇందిరా మహిళా శక్తి పథకం మహిళల ఆర్థికాభివృద్ధికి అండగా నిలుస్తుందని, స్వయం సహాయక గ్రూపుల సభ్యులు సద్వినియోగం చేసుకుని వ్యాపార వేత్తలుగా ఎదిగి ఇతరులకు ఉపాధి కల్పించే స్థాయికి రావాలని ఆకాంక్షిం చారు.



వ్యాపారాభివృద్ధికి ప్రతి సోమవారం జరిగే ప్రజావాణి, అలాగే ఇతర కార్యక్రమాలు జరిగే సందర్భంగా కార్యాలయం ముందర స్టాల్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. క్యాంటీన్ అందరికీ తెలిసేలా పెద్ద ఫ్లెక్సీ ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిపిఆర్వో శ్రీనివాస్, విద్యుత్ శాఖ ఎస్ ఈ మల్చూర్ నాయక్, డీఈఓ రాజేందర్ తదితరులు కలెక్టర్ తో పాటు అల్పాహారం చేశారు.

# మహిళల అభివృద్ధికి పాటుపడిన జ్యోతిరావు పూలే

**- ఆర్ఎస్ఎస్ కనుసన్నల్లోనే రాజ్యాంగం రద్దుకు కుట్ర : కేవీపీఎస్ రాష్ట్ర అధ్యక్షులు జాన్‌వెస్లీ**

**- పూలే 134వ వర్ధంతి**

మహబూబ్‌నగర్: మహిళల అభివృద్ధి కోసం పాటుపడిన మహానుభావుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని కేవీపీఎస్ రాష్ట్ర అధ్యక్షులు జాన్‌వెస్లీ అన్నారు. రిజర్వేషన్లను రద్దుచేసి అణగారిన వర్గాలను అభివృద్ధికి దూరంగా ఉంచేందుకు ఆర్ఎస్ఎస్ కనుసన్నల్లో రాజ్యాంగం రద్దుకు మతోన్మాద బీజేపీ కుట్ర చేస్తోందని చెప్పారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని సీపీఐ(ఎం) కార్యాలయంలో జ్యోతిరావు పూలే 134వ వర్ధంతి నిర్వహించారు. పూలే చిత్రపటానికి జాన్‌వెస్లీ, రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.సాగర్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.వెంకట రాములు పూలమాల వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా జాన్‌వెస్లీ మాట్లాడుతూ.. బడుగు బలహీనవర్గాలు, మహిళల అభివృద్ధి కోసం పూలే ఎంతో కృషి చేశారని అన్నారు. జ్యోతిరావు పూలే చిన్నతనం నుంచే సమాజంలో జరుగుతున్న కుల వివక్ష, అంటరానితనానికి వ్యతిరేకంగా, స్త్రీలకు సమాన హక్కుల కోసం కృషి చేశారని తెలిపారు. సాంఘిక దురాచారాలకు వ్యతిరేకంగా పోరాడిన మహనీయుడన్నారు. యువతీయువకులు ఆయన స్ఫూర్తితో ముందుకెళ్లాలని సూచించారు. స్త్రీలకు సమాన హక్కులు కావాలని, స్త్రీ విద్యపై పోరాడారని, తన భార్య సావిత్రిబాయి పూలేకు స్వయంగా చదువు నేర్పించి ఆమె ద్వారా 1948లో పూణేలో బాలికల విద్య కోసం పాఠశాలను ప్రారంభించారని వివరించారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ వర్గాలకు రిజర్వేషన్లు కల్పించిందన్నారు. కానీ, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఆ రిజర్వేషన్లను రద్దుచేసి అణగారిన వర్గాలను అభివృద్ధికి దూరంగా ఉంచేందుకు యత్నిస్తోందని ఆరోపించారు. రాజ్యాంగ రక్షణ కోసం, రాజ్యాంగ కల్పించిన హక్కుల సాధన కోసం, ప్రయివేట్ రంగంలో రిజర్వేషన్ల కోసం పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు ఎం.మాణిక్యరాజు, టౌన్ కార్యదర్శి ఆదివిష్ణు, నాయకులు రాజు, నందు, భాస్కర్, సురేష్, విజరు తదితరులు పాల్గొన్నారు.



# సంక్షోభ హాస్టళ్లుగా సంక్షేమ హాస్టళ్లు

**– విద్యాశాఖ గాలికి..ఢిల్లీ చుట్టూ సీఎం చక్కర్లు**
**: డాక్టర్ కాసం వెంకటేశ్వర్లు**



హైదరాబాద్: కాంగ్రెస్ ప్రభుత్వంలో రాష్ట్రంలోని సంక్షేమ హాస్టళ్లు సంక్షోభ హాస్టళ్లుగా మారాయని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కాసం వెంకటేశ్వర్లు విమర్శించారు. గురువారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి తన దగ్గర హోం, సాంఘిక సంక్షేమం, విద్య, మున్సిపల్ లాంటి ముఖ్యమైన శాఖలను తన దగ్గర పెట్టుకుని పాలనను గాలికొదిలేసి ఢిల్లీ చుట్టూ చక్కర్లు కొడుతున్నారని విమర్శించారు. గురుకులాల్లో ఫుడ్ పాయిజన్ ఘటనలపై హైకోర్టు మొట్టికాయలు వేసినా కాంగ్రెస్ ప్రభుత్వానికి చీమకుట్టినట్టు కూడా లేదన్నారు. రేవంత్‌రెడ్డి సర్కారు వచ్చిన తర్వాత గురుకుల పాఠశాలల్లో 51 మంది విద్యార్థులు చనిపోయారనీ, 23 మంది చిన్నారులు బలవన్మరణానికి పాల్పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. పది మంది విద్యార్థులు అనుమానాస్పద రీతిలో మరణించారని తెలిపారు. నలుగురు విద్యార్థులు ఫుడ్ పాయిజన్‌తో, 14 మంది అనారోగ్యంతో చనిపోయారని వివరించారు. సంక్షేమ హాస్టళ్లలో ప్రతిపక్షాలు కుట్రచేసి పిల్లల్ని చంపేస్తున్నరంటూ మంత్రి సీతక్క మాట్లాడటాన్ని తప్పుబట్టారు. ఫుడ్ పాయిజన్ ఘటనలతో విద్యార్థులు అవస్థలు పడుతుంటే ఆకునూరి మురళి, కోదండరాం వంటి విద్యావేత్తలు ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. కేసీఆర్ దారిలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నడుస్తున్నారని విమర్శించారు. కేటీఆర్ మతిభ్రమించి మాట్లాడుతున్నా రన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్‌లది దూప్ ఫైట్ అన్నారు. ఓటుకు నోటు కేసులో రేవంత్ రెడ్డికి శిక్ష పడకుండా బీఆర్ఎస్ పార్టీ కాపాడితే కాంగ్రెస్ కేసీఆర్ కుటుంబాన్ని రక్షిస్తున్నదని ఆరోపించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, ధరణి పోర్టల్, టీఎస్ పీఎస్సీ నియామకాల్లో అవినీతికి పాల్పడితే..ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం హైడ్రా, మూసీ, పాలమూరు–రంగారెడ్డి ఇరిగేషన్ ప్రాజెక్టు అంచనాల పెంపు, ధాన్యం కొనుగోళ్లలో అవినీతికి తెరలేపిందని విమర్శించారు. మీడియా సమావేశంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్ గౌడ్, పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కట్టా సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో వైద్య శిబిరాలు..



జమ్మికుంట: జమ్మికుంట మండలం లోని వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని మాచనపల్లి గ్రామములో డాక్టర్ ఫర్హానుద్దీన్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో 124 మంది గ్రామస్తులకి వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. 6 గురు జ్వర పీడితులకు ఆర్ డి టి కిట్స్ ద్వారా మలేరియా, డెంగీ పరీక్షలు చేశారు. 5 గురు జ్వర పీడితులకు రక్త నమూనాలను సేకరించి, వ్యాధి నిర్ధారణ పరీక్షల నిమిత్తం ల్యాబ్ కి పంపించినట్లు డాక్టర్ తెలిపారు. అదేవిధంగా పాపక్కపల్లి గ్రామములో డాక్టర్ రాజేష్ కుమార్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించి 69 మంది గ్రామస్తులకి మందులు పంపిణీ చేశారు. ముగ్గురికి జ్వర పీడితులకి రక్త నమూనాలను సేకరించి పరీక్షల నిమిత్తం ల్యాబ్ కి పంపించారు.

ఈ రెండు గ్రామాలలో వైద్య శిబిరాలకు వచ్చిన ప్రజలకు అసంక్రమిత వ్యాధులు రక్త పోటు, మధుమేహం పరీక్షలు నిర్వహించి, అవసరం ఉన్న వారికి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులకి సీజనల్ వ్యాధులు మలేరియా, డెంగీ, చికెన్ గున్య మొదలగు వ్యాధులు వ్యాపించు విధానం, వ్యాధి లక్షణాలు, తీసుకోవలసిన జాగ్రత్తల గురించి క్లుప్తంగా డాక్టర్ వివరించారు. వ్యక్తి గత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత, డ్రై డే ల పై అవగాహన కల్పించారు. మహిళలకు ఆరోగ్య మహిళా ప్రోగ్రాం పై అవగాహన కల్పించారు. దోమల నివారణ , అవి కుట్ట కుండా తీసుకోవలసిన జాగ్రత్తలను గ్రామస్తులకి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమములో హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, హెల్త్ సూపర్ వైజర్స్ సదానందం, కుసుమకుమారి, హెల్త్ అసిస్టెంట్ నరేందర్, ఏఎన్ఎంలు సావిత్రి, రమ , పంచాయతీ కార్యదర్శులు ప్రసాద్, నరేందర్ రెడ్డి, ఆశా కార్యకర్తలు రమాదేవి, కవిత, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తాం

**– వలసల జిల్లాకే వలసలు రావాలి**
**– మిగతా రుణమాఫీ, రైతుభరోసాపై 30న సీఎం ప్రకటన : వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల**
**– దుర్భర ఆర్థిక పరిస్థితుల్లోనూ రైతు రుణమాఫీ చేశాం :ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి**
**– రైతుల పండుగను చూస్తుంటే ఆనందం వేస్తోంది : ఆరోగ్య శాఖ మంత్రి రాజనర్సింహ**
**– అమిస్తాపూర్‌లో 'రైతు పండుగ' ప్రారంభం**



మహబూబ్‌నగర్: తక్కువ ఖర్చుతో అధిక లాభాలు వచ్చే కొత్త వంగడాలతోపాటు కొత్త వ్యవసాయ విధానాలతో సేంద్రీయ వ్యవసాయ విధానాన్ని ప్రోత్సహిస్తామని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలన ఏడాది పూర్తవుతున్న సందర్భంగా మహబూబ్‌నగర్ జిల్లా భూత్పూర్ మండల కేంద్రంలోని అమిస్తాపూర్ గ్రామంలో మూడ్రోజులపాటు (28–30వరకు) నిర్వహిస్తున్న 'రైతు పండుగ'ను గురువారం మంత్రి ప్రారంభించారు. దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన రైతుల అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ.. రైతులపై భారం పడకుండా అధునాతన వ్యవసాయ విధానాన్ని ప్రోత్సహించేందుకు ఈ సంబురాలలో ప్రత్యేక స్టాల్స్ ఏర్పాటు చేసి అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. రైతులందరూ కొత్తకొత్త పంటల సాగుకు ముందుకు రావాలని సూచించారు. ఎక్కువ ఆదాయం వచ్చే వ్యాపార పంటల వైపు దృష్టిసారించాలని చెప్పారు. బూర్గుల రామకృష్ణారావు తర్వాత ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన వ్యక్తి మళ్లీ ముఖ్యమంత్రి కావడం అదృష్టమన్నారు. జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేసి బతుకు జీవనం కోసం వలసలు పోయే ప్రజలు ఈ జిల్లాకే వలసలు వచ్చేలా అభివృద్ధి చేస్తామని తెలిపారు. రాష్ట్రం అప్పుల్లో ఉన్నా.. ఆర్థిక వనరులు సమృద్ధిగా లేకపోయినా ఇప్పటికే ఎక్కువ మంది రైతులకు రుణమాఫీ చేశామన్నారు. మిగిలిన రుణమాఫీ, రైతు భరోసా వంటి అంశాలపై 30వ తేదీన జరిగే రైతుల సభలో ముఖ్యమంత్రి స్వయంగా ప్రకటన చేస్తారని తెలిపారు. మేము చేయలేకపోతే రైతుల కాళ్లు పట్టుకొని క్షమాపణ కోరుతామని, మీరిచ్చిన అధికారం మీ కోసమే వినియోగిస్తామని అన్నారు.

# జిల్లా సదస్సు కు గీత కార్మికుల తరలి రావాలి

**కేజీకేఎస్ జిల్లా నాయకులు రంగు సత్యనారాయణ గౌడ్**



తాడ్వాయి: కల్లుగీత కార్మికుల సమస్య పరిష్కారానికై డిసెంబర్ 3వ తేదీలో జిల్లా కేంద్రంలో జరుగు కల్లుగీత కార్మిక సంఘం జిల్లా సదస్సును జయప్రదం చేయాలని, తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా నాయకులు రంగ సత్యనారాయణ గౌడ్ అన్నారు. మండలంలోని నార్లాపూర్ లో కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ములుగు జిల్లాలో 9 మండలాల్లో కల్గీత కార్మికులు గీత వృత్తి చేసుకొని జీవిస్తున్నారని అన్నారు. మొత్తం 60 సొసైటీలు ఉండగా, అందులో 23 సొసైటీలు ప్రభుత్వ లైసెన్సులు కలిగి ఉన్నాయని చెప్పారు. మిగతా 37 సొసైటీలు ప్రభుత్వ లైసెన్సులు లేకుండా తాడి చెట్లు జీవనం గడుపుతున్నారని ఆవేదన చెందారు. ప్రభుత్వ సోసైటీ లేని గీతా కార్మికులు చెట్లపై నుండి పడి ప్రమాదాల బారిన పడ్డ గీత కార్మికుల బాధలు వర్ణాతీతంవని అన్నారు. ప్రభుత్వం వెంటనే ఎన్నికల ముందు ఇచ్చిన గీతా కార్మికుల హామీలను అమలుపరచాలన్నారు. ఏజెన్సీలో రద్దయి నా గీతా కార్మికులను పునరుద్ధరించాలని ఆయన డిమాండ్ చేశారు.ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో గీతా కార్మికులకు ప్రత్యేక సదుపాయం కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో భూషబోయిన రవి కుమార్, సమ్మయ్య,బాలరాజు, గీత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన కార్మికులకు రూ.10 వేలు చెల్లించాలి: సీఐటీయూ




అశ్వారావుపేట: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు మధ్యాహ్నం భోజన వంట కార్మికులకు రూ. 10 వేలు వేతనం పెంచాలని, మార్కెట్లో పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెనూ ఛార్జీలు రెట్టింపు చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్ డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన పథకం కార్మిక సంఘం సీఐటీయూ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు స్థానిక ఎంఈఓ కార్యాలయం వద్ద గురువారం ధర్నా నిర్వహించి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఎం.సీ.ఓ మహబూబ్ కు అందజేశారు. ఈ సందర్భంగా అర్జున్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తవుతున్నా మధ్యాహ్న భోజన కార్మికులకు ఇచ్చిన రూ. 10 వేల వాగ్దానం నెరవేర్చలేదని,మెనూ చార్జీలు పెంచటానికి రాష్ట్ర ప్రభుత్వానికి టైం సరి పోలేదని అన్నారు.మధ్యాహ్న భోజన కార్మికులు అప్పులు తెచ్చి ఎదురు పెట్టుబడి పెట్టి వంట ఏజెన్సీలు నిర్వహిస్తున్నప్పటికీ నాలుగైదు నెలలు బిల్లులు వేతనాలు రాక అనేక ఇబ్బందులకు గురవుతున్నారని వాపోయారు.రాష్ట్ర ప్రభుత్వం అంతో ఇంతో గౌరవ వేతనం పెంచినప్పటికీ కేంద్ర ప్రభుత్వం ఈ 11 సంవత్సరాలు కాలంలో పైసా పెంచలేదని,మధ్యాహ్న భోజన కార్మికుల పట్ల మోడీ ప్రభుత్వ చిత్తశుద్ధి అర్థమవుతుందని అన్నారు.మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించకపోగా పప్పు బంగాళదుంపలు నూనెలు రేట్లు విపరీతంగా పెంచి మధ్యాహ్న భోజన కార్మికుల పై మోయలేని భారం మోపిందని అన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యల పట్ల సానుకూలంగా నిర్ణయాలు తీసుకొని వారి సమస్యలు పరిష్కరించాలని,మధ్యాహ్నం కార్మికులకు ప్రభుత్వాలు సంవత్సరంలో 10 నెలలు మాత్రమే వేతనం ఇస్తున్నాయని మిగతా రెండు నెలలకు కూడా వేతనాలు ఇవ్వాలని,పెరుగుతున్న ధరలకు తగ్గట్లు విద్యార్థుల మెనూ చార్జీలు పెంచాలని కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలని, గుడ్లు కు, గ్యాస్ కు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు నన్ని నాగ దుర్గ,యామిని,సీత రాములమ్మ,కనక మహాలక్ష్మి, రమాదేవి,యశోద తదితరులు పాల్గొన్నారు.

# సీపీఐ(ఎం) జిల్లా మహాసభలను జయప్రదం చేయండి..

**– సోమ మల్లారెడ్డి మండల కార్యదర్శి**



గోవిందరావుపేట : సీపీఐ(ఎం) జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని పార్టీ మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి పిలుపునిచ్చారు. మండలంలోని సీపీఐ(ఎం) పార్టీ కార్యాలయంలో పార్టీ మండల కమిటీ సమావేశం అంబాల మురళి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మల్లారెడ్డి హాజరై మాట్లాడారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలపై బారాలు వేస్తూ కార్పొరేట్ సంస్థలకు ప్రతినిధులుగా పనిచేస్తున్నాయని ఆయన ధ్వజమెత్తారు . నిత్యవసర ధరలు ఆకాశాన్ని అంటాయని అన్నారు . సామాన్య ప్రజలు బ్రతకడమే భారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు.దేశంలో నిరుద్యోగం పేదరికం పెరుగుతుందని రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర రాక రైతులు అప్పుల పాలై ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని అన్నారు . ములుగు జిల్లాలో సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో రైతులు కూలీలు విద్యార్థులు యువజనలు మహిళలు నిరుద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించాల్సిన అవసరం ఉందని అందుకోసం ములుగు జిల్లా సీపీఐ(ఎం) పార్టీ మహాసభలు డిసెంబర్ 6, మరియు 7 తేదీలలో ఏటునాగారం మండల కేంద్రంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ మహాసభలకు సీపీఐ(ఎం) పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ హాజరవుతున్నారని ఆయన అన్నారు. జిల్లా నలమూరు నుండి 400 మంది ప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు . డిసెంబర్ ఆరవ తారీఖున భారీ బహిరంగ సభ ఉంటుందని పేర్కొన్నారు . ఈ మహాసభల విజయవంతానికి అన్ని వర్గాల ప్రజలు మద్దతు ఇవ్వాలని అదేవిధంగా ఆర్థిక హార్దిక సహాయ సహకారాలు అందించాలని కోరారు . ఈ సమావేశంలో మండల కమిటీ సభ్యులు గొంది రాజేష్, కడారి నాగరాజు, ఎస్డి అంజాద్ మంచాల కవిత, గుండు రామస్వామి, గుండు లేనిన్, కాప కోటేశ్వరరావు. సప్పిడి ఆది రెడ్డి, సదానందం ,వంక నాగేష్ ,కొటె కృష్ణారావు,జి ఐలయ్య,సామ చంద్రారెడ్డి ఖ్యాతం సూర్యనారాయణ, కందుల రాజేశ్వరి,ఎం రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ ఫాం సాగుతో నికర ఆదాయం

**: డీఎస్ హెచ్ ఓ కిషోర్**



అశ్వారావుపేట : సాగునీటి సౌకర్యం, వ్యవసాయ భూముల్లో ప్రతి రైతు ఆయిల్ ఫాం సాగు చేసుకోవాలని,మొక్కజొన్న, వేరు శనగ,పత్తి వంటి ఇతర పంటలు సాగు చేసే రైతులు ఆయిల్ ఫాం సాగు కు మారాలని డిఎస్ హెచ్ ఓ (ఇంచార్జి) జే.కిషోర్ సూచిచారు.మండలంలోని పలు గ్రామాల్లో గురువారం ఆయన పర్యటించారు. అశ్వారావుపేట, వినాయకపురం గ్రామాల్లో సబ్సిడీ పై ఏర్పాటు చేసిన డ్రిప్ యూనిట్లను తనిఖీ చేసి, నిర్వహణను పరిశీలించారు. నారంవారిగూడెం ఆయిల్ ఫాం నర్సరీ ని పరిశీలించి మొక్కల నాణ్యతను పరీక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం టన్ను ఆయిల్ ఫాం ధర రూ. 19 వేలు పైగా ఉందని,ఈ పంట తో దీర్ఘకాలం పాటు నికర ఆదాయం అందుతుందని తెలిపారు. అలాగే తోటల నిర్వహణకు 4 ఏళ్ళ పాటు ప్రభుత్వం రైతులకు రాయితీలు అందిస్తుందని, దళారీ వ్యవస్థ లేకుండానే రైతులు నేరుగా పంటను ఫ్యాక్టరీలకు తరలించవచ్చని, ప్రకటించిన కనీస ధరతో పాటు రవాణా చార్జీలను అయిల్ఫెడ్ చెల్లిస్తుందని వివరించారు. అంతరించిపోతున్న అడవుల పునరుద్ధరణ,పర్యావరణ ఆయిల్ ఫాం తోటలు దోహదపడతాయని తెలిపారు. అంతర పంటల సాగు ద్వారా అదనపు ఆదాయం పొందవచ్చని,అంతర పంటలకు సైతం సబ్సిడీ పథకాలు అందిస్తున్నట్లు చెప్పారు.ఐదు ఎకరాల ఆయిల్ ఫాం తోట ఆదాయం సాఫ్ట్వేర్ వేతనంతో సమానమని అన్నారు. ఆయిల్పాం సాగు చేసి నికర ఆదాయం పొందాలని, సబ్సీడీ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని రైతులను కోరారు.దమ్మపేట ఉద్యాన అధికారి సందీప్, సిబ్బంది ఉన్నారు.

# క్లాబ్యాక్ ఆఫ్ కమిషన్ నిబంధనను నిలిపేయాలి

**– పాలసీలపై బోనస్‌రేటు పెంచాలి.. ప్రీమియంపై జీఎస్టీ తొలగించాలి : ఎల్ఐసీ ఏజెంట్ల ధర్నాలో సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జె.వెంకటేశ్**




హైదరాబాద్: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం క్లాబ్యాక్ ఆఫ్ కమిషన్ నిబంధన పేరుతో ఎల్ఐసీ ఏజెంట్లకు వస్తున్న కమిషన్‌ను ఐదు శాతం తగ్గించడం అన్యాయమనీ, ఆ నిబంధనను వెంటనే ఎత్తేయాలని ఎల్ఐసీ ఏజెంట్స్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా (సీఐటీయూ అనుబంధం) రాష్ట్ర గౌరవాధ్యక్షులు, సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జె.వెంకటేశ్ డిమాండ్ చేశారు. గురువారం సికింద్రాబాద్‌లోని ఎల్ఐసీ కార్యాలయం వద్ద హైదరాబాద్–సికింద్రాబాద్ కమిటీల ఆధ్వర్యంలో నలపరాజు సైదులు అధ్యక్షతన మహాధర్నా నిర్వహించారు. అందులో ఎల్ఐసీ ఏఓఐ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఎస్వీఎన్. రెడ్డి, తన్నీరు కుమార్, సికింద్రాబాద్ జోనల్ అధ్యక్షులు మంజునాథ్, హైదరాబాద్ డివిజన్ కన్వీనర్ గూడూరు ఆదిత్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జె.వెంకటేశ్ మాట్లాడుతూ..దేశంలో ఏ సంస్థలోని ఉద్యోగులకైనా ఉన్న జీతాలను, కమిషన్లను తగ్గించకుండా పెరిగే ధరలకనుగుణంగా కొంత మొత్తంలోనైనా పెంచడం సాంప్రదాయమని చెప్పారు. దానికి భిన్నంగా మోడీ సర్కారు ఎల్ఐసీ ఏజెంట్లకు కమిషన్ తగ్గించడం దారుణమని విమర్శించారు. ఇన్సూరెన్స్ పాలసీల ప్రీమియంపై జీఎస్టీని తక్షణమే ఎత్తేయాలని డిమాండ్ చేశారు. ఎల్ఐసీ ఏజెంట్లు కేవలం తమ భద్రత కోసమే కాకుండా ఎల్ఐసీ మరింత పటిష్టంగా ఉండాలనీ, సంస్థ పరిరక్షణే ధ్యేయంగా శ్రమించి పని చేస్తున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో ఎల్ఐసీ బలోపేతం కోసం తెలంగాణ రాష్ట్రంలోని ప్రజలందర్నీ ఎల్ఐసీ ఏఓఐ జాగృతం చేసే కృషికి, భవిష్యత్ కార్యాచరణకు సీఐటీయూ తెలంగాణ రాష్ట్ర కమిటీ అండగా నిలబడుతుందని హామీనిచ్చారు.

# కోళ్ల మాంసంలో యాంటీబయోటిక్స్

హైదరాబాద్: మామూలుగా వీకెండ్ వచ్చిందంటే నాన్ వెజ్ ప్రియులు చికెన్ లేదా మటన్ ఎక్కువగా ప్రిఫర్ చేస్తుంటారు. కానీ ఈ మధ్యకాలంలో ప్రతిరోజు చికెన్ లాగించడం కామన్‌గా మారింది. ఎక్కువగా మార్కెట్‌లో బాయిలర్ కోళ్లు అందుబాటులో ఉండడం.. ధర కూడా అన్ని వర్గాల వారికి సరసంగా ఉండటంతో ఆ కోడి మాంసాన్ని తింటున్నారు. కానీ తెలంగాణలో అందుబాటులో ఉన్న బ్రాయిలర్ కోళ్ల మాంసాన్ని తినడం అంత మంచిది కాదు అంటున్నారు నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్ శాస్త్రవేత్తలు.తెలంగాణ రాష్ట్రంతో పాటు కేరళలో అందుబాటులో ఉన్న కోళ్ల మాంసంలో యాంటీబయోటిక్స్‌ను తట్టుకునే ప్రమాదకరమైన బ్యాక్టీరియా వృద్ధి చెందుతున్నట్లు ఔఐఔ శాస్త్రవేత్తలు గుర్తించారు. కోళ్ల ఫామ్‌లలో కోళ్లకు అవసరం అయినా లేకపోయినా యాంటీబయోటిక్స్ ఇష్టం వచ్చినట్టు ఇవ్వడంతో వాటిలో యాంటీ మైక్రోబయల్ రెసిస్టెన్స్ వృద్ధి చెందుతున్నదని పరిశోధకులు నిర్ధారించారు. ఇలాంటి మాంసంను సరిగ్గా ఉడికించకుండా తినడం వల్ల ఏఎంఆర్ జన్యువు మనుషుల్లోనూ వృద్ధి చెందే ప్రమాదం ఉందని ఈ పరిశోధనలో తేల్చారు.పరిశోధనలో భాగంగా కొన్ని కోళ్ల ఫామ్‌లోని 100 వరకు శాంపిలను స్వీకరించి వాటి నుంచి డిఎన్ఏలు వేరుచేసి రీసెర్చ్ చేయగా షాకింగ్ కలిగించే అంశాలు తెలిసాయి. ఈ ఫామ్ కోళ్ల రెట్టలో విరోచనాలకు కారణమయ్యే ఈ కోలి, చర్మవ్యాధులకు కారణమయ్యే స్టెఫీలో కాకస్ ఆరియాస్‌తో పాటు క్లాస్ట్రిడియం పెర్ ఫ్రిజెన్స్, క్లెబ్సియెల్లా ఎంటరో కోకస్ ఫెకాలిస్ లాంటి హానికరమైన బ్యాక్టీరియా ఆనవాళ్లను శాస్త్రవేత్తలు గుర్తించారు.

# వరి వేస్తే ఉరి కాదు.. సిరి

## క్వింటాకు 500 బోనస్తో రైతుల్లో సంతోషం

మహబూబ్ నగర్: మహబూబ్నగర్ జిల్లా అమిస్తాపూర్లో రైతు పండుగ సదస్సును మంత్రులు దామోదర రాజ నర్సింహ, తుమ్మల నాగేశ్వరరావు, జూపల్లి కృష్ణారావు ప్రారంభించారు. సదస్సులో భాగంగా వ్యవసాయ ఉత్పత్తుల స్టాల్స్లో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ను మంత్రులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆరోగ్యశాఖ మంత్రి, మహబూబ్నగర్ ఇంచార్జ్ మినిస్టర్ దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ రైతుల పండుగను జరుపుకోవడం చాలా ఆనందంగా ఉంది. అధునిక సాగు పద్ధతులను నేర్చుకోవడానికి రైతులు చూపిస్తున్న ఆసక్తి చూస్తుంటే చాలా సంతోషం కలుగుతోంది. వ్యవసాయం దండగ కాదు, పండుగ అని చెప్పాం. ప్రభుత్వం వచ్చిన మొదటి రోజు నుంచే ఆ మాటను ఆచరణలోకి తీసుకొచ్చాం. 11 నెలల కాలంలోనే 54,280 కోట్ల రూపాయలు రైతుల సంక్షేమం, అభివృద్ధి కోసం ఖర్చు చేశాం. ఏకకాలంలో 22.5 లక్షల మంది రైతులకు 18 వేల కోట్ల రుపాయల రుణమాఫీ చేశాం. ఈ వానకాలం సీజన్లో సుమారు 67 లక్షల ఎకరాల్లో, 153 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని తెలంగాణ రైతాంగం పండించింది. పండిన ప్రతి గింజనూ కొనే బాధ్యత మా ప్రభుత్వానిది. రైతులకు ఇబ్బంది కలగకుండా ధాన్యం సేకరణకు 8 వేల కేంద్రాలను ప్రారంభించాం. ఇప్పటికే నాలుగున్నర లక్షల మంది రైతుల నుంచి సుమారు 26 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించాం. రైతుల ఖాతాల్లో 5 వేల కోట్ల రూపాయలు జమ చేశామని అన్నారు.వరి వేస్తే ఉరి అని గత ప్రభుత్వం రైతులను బెదిరించింది.వరి వేస్తే ఉరి కాదు.. సిరి అని మా ప్రభుత్వం రైతులకు అండగా నిలిచింది. మా ప్రభుత్వం సన్న వడ్లు పండించిన రైతులకు, క్వింటాకు 500 రూపాయల బోనస్ ఇస్తోంది.వరి మాత్రమే కాదు, కందులు, శనగలు, జొన్నలు, సోయాబీన్ వంటి పంటలకు మద్ధతు ధర ప్రకటించి, కొనుగోలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది.ఇప్పుడు వ్యవసాయమంతా యంత్రాల మీదే నడుస్తోంది.నాటు వేయడం దగ్గర్నుంచి కోత కోసే వరకూ ప్రతి పనికీ యంత్రాలు వచ్చాయి.ఇప్పుడిప్పుడే వ్యవసాయంలో డ్రోన్ల వినియోగం పెరుగుతోంది.భవిష్యత్తులో యాంత్రీకరణ ఇంకా పెరుగుతుంది.ఈ యంత్రాలు రైతులకు శారీరక శ్రమను తగ్గించడంతో పాటు, పెట్టుబడిని కూడా తగ్గిస్తున్నాయి.సాగుకు సాంకేతికతను జోడించి రైతుల ఆదాయం పెంచేలా చర్యలు తీసుకుంటున్నాం. సాంకేతికతపై రైతులకు అవగాహన కల్పించేందుకు ఇలాంటి సదస్సులు నిర్వహిస్తామని అన్నారు.

# భేటీ పడావో... భేటీ భచావో పై అవగాన సదస్సు



జయశంకర్ భూపాలపల్లి: జిల్లాలోని భూపాల్ పల్లి మండలం గొర్లవేడు గ్రామంలో విలేజ్ స్పెషల్ ఆఫీసర్ వి నారాయణ రావు అధ్యక్షతన పల్లె దావకాన మరియు జడ్పీహెచ్ఎస్ స్కూల్లో మహిళలకు, బాలికలకు (ఉమెన్ హబ్) మహిళా సాధికారత కేంద్రం అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమం లో మహిళా సాధికారత ఇంచార్జ్ డిస్ట్రిక్ట్ మిషన్ కోఆర్డినేటర్ అనూష మాట్లాడుతూ విద్యార్థులకు బేటి బచావో బేటి పడావో పథకం ముఖ్య ఉద్దేశం ఆడపిల్లల యొక్క విద్య సేఫ్ టచ్ అన్ సేఫ్ టచ్ అదేవిధంగా ఆడపిల్లలపై లైంగిక వేధింపులు రోజుకు రోజు ఎక్కువవుతున్నాయని ఎవరిని నమ్మొద్దని లైంగిక వేధింపులపై ఫోక్సో చట్టం మరియు మహిళల హక్కులు, సేవలు అలాగే లింగ నిర్ధారణ చట్టం, ఆడ మగ సమానమేనని బాల్య వివాహాలను అరికట్టాలని, లింగ వివక్షత చూప వద్దని బాల్య వివాహ నిషేధ చట్టం , అక్రమ రవాణా, గృహహింస చట్టం, సోషల్ మీడియా పట్ల జాగ్రత్తగా ఉండాలని సైబర్ నేరాలు వాటి వల్ల కలిగే అనర్థాల గురించి మరియు మహిళలు ఆపద సమయంలో ఉమెన్ హెల్ప్ లైన్ 181 ,18 సంవత్సరాల లోపు పిల్లలు చైల్డ్ హెల్ప్ లైన్ 1098 , వృద్ధులు 14567 ,సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1930 ఉపయోగించుకోవాలని తెలిపారు మరియు మహిళలు ప్రభుత్వ పథకాలను ఉపయోగించుకొని ముందుకు వెళ్లాలన్నారు మరియు అంగన్వాడి సూపర్వైజర్ సునీత మాట్లాడుతూ పోషకాహారం ప్రాముఖ్యత గురించి తెలిపారు ఈ కార్యక్రమంలో డి హెచ్ ఈ డబ్ల్యూ అకౌంటసిస్టెంట్ సురేష్ స్కూల్ హెడ్మాస్టర్ అనిత పంచాయతీ కార్యదర్శి కోటి మీరు అంగన్వాడీ టీచర్స్ కవిత, లత వసుమతి ఏఎన్ఎం గీత ఆశాలు, మహిళలు, బాలికలు పాల్గొన్నారు.

# కేడర్ లో జవసత్వాల కోసం వ్యూహాలు

మెదక్: పార్లమెంట్ ఎన్నికల తర్వాత సైలెంట్ మోడ్ లోకి వెళ్లిపోయిన గులాబీ పార్టీ.. క్యాడర్ను గాడిన పెట్టేందుకు రెడీ అవుతోంది. ఈ నెల 29న దీక్షా దివస్ తో మళ్లీ డోస్ పెంచాలని ప్రణాళికలు సిద్ధం చేసింది. ఆ రోజు నుంచి జిల్లా పార్టీ ఆఫీసులో పార్టీ కార్యక్రమాల నిర్వహణ మొదలు పెట్టేలా కార్యాచరణ సిద్ధం చేసింది. దీక్షా దివస్ కు ముందుగానే సమావేశాలు ఏర్పాటు చేసి ఈ కార్యక్రమాన్ని సక్సెస్ చేసేందుకు బీఆర్ఎస్ రెడీ అవుతోంది. పార్టీ కేడర్ లో ఉత్సాహం నింపేందుకు పావులు కదుపుతోంది బీఆర్ఎస్. ప్రధాన ప్రతిపక్ష పార్టీగా అధికార పార్టీపై ప్రజా ఉద్యమాలకు శ్రీకారం చుడుతోంది.మరో నాలుగేళ్ల పాటు ప్రతిపక్ష పార్టీగా చురుగ్గా వ్యవహరించాలంటే పార్టీ కేడర్ ను భాగస్వామ్యం చేయాలనే లక్ష్యంగా అడుగులు వేస్తోంది. పార్టీ సభ్యత్వ నమోదు, స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని జిల్లా కార్యాలయాల ద్వారా ఆయా జిల్లాల్లో కార్యక్రమాలు మొదలు పెట్టాలని బీఆర్ఎస్ భావిస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా హైదరాబాద్, వరంగల్ మినహా దాదాపు అన్ని జిల్లాల్లో పార్టీ కార్యాలయాలు ఉన్నాయి. అసెంబ్లీ ఎన్నికలకు ముందే వీటిని ప్రారంభించినా.. నిర్వహణ లోపంతో అవి నామ మాత్రంగానే మిగిలిపోయాయి. ఇప్పుడు వాటన్నింటిని యాక్టివేట్ చేయాలనే వ్యూహాలు రచిస్తోంది బీఆర్ఎస్.ఇక మలి దశ తెలంగాణ ఉద్యమాన్ని మలుపు తిప్పిన కేసీఆర్ ఆమరణ దీక్ష చేపట్టిన నవంబర్ 29న ప్రతి ఏడాది గులాబీ పార్టీ దీక్షా దివస్ గా నిర్వహిస్తోంది. దీక్షా దివస్ ను ఇప్పుడు కేంద్ర స్థాయిలో కేడర్ ను పెద్ద ఎత్తున భాగస్వామ్యం చేస్తూ నిర్వహించాలని నిర్ణయం తీసుకుంది. దీక్షా దివస్ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో పండ్లు పంపిణీ చేయడం, సేవా కార్యక్రమాలు నిర్వహించడం, కేసీఆర్ చిత్రపటాలకు పాలాభిషేకం చేయడం వంటి కార్యక్రమాలను పార్టీ నిర్వహించబోతోంది.

- ఈ నెల 29న దీక్షా దివస్ తో డోస్ పెంచాలని వ్యూహాలు
- జిల్లాలకు ఇంచార్జ్ లను నియమించిన బీఆర్ఎస్ అధిష్టానం
- ఈ నెల 26న జిల్లా ఆఫీసుల్లో కార్యకర్తలతో ఇంఛార్జ్ ల మీటింగ్
- దీక్షా దివస్ రోజున చేపట్టాల్సిన కార్యక్రమాలపై దిశానిర్దేశం
- జిల్లాల ఆఫీసుల్లో వరుసగా పార్టీ కార్యక్రమాలకు ప్లాన్
- డిసెంబర్ 9న మేడ్చల్ జిల్లా పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం
- తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించాలని నిర్ణయం

# సరోగసి ద్వారా పిల్లలను ఇస్తానని... భవనం నుంచి దూకిన మహిళ

హైదరాబాద్: హైదరాబాద్లో అత్యంత లగ్జరీ ఆపార్టుమెంట్ కాంప్లెక్స్లో ఒకటి అయిన మైహోంభూజాలో ఓ మహిళ తొమ్మిదో అంతస్తు నుంచి పడి చనిపోయింది. ఈ విషయం తెలిసిన వెంటనే పోలీసులు వచ్చి మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ఆస్పత్రికి పంపించి విచారణ ప్రారంభించారు. ఆమె ఆత్మహత్య చేసుకున్నారా.. లేకపోతే ఎవరైనా తోసేశారా..లేకపోతే పారిపోవడానికి ప్రయత్నించి కిందపడి చనిపోయారా అన్నది పోలీసులకు సస్పెన్స్ గా మారింది. అంతకు మించి ఆమె ఆ ఇంట్లోకి సరోగసి ద్వారా బిడ్డను కనిపెట్టడానికి వచ్చినట్లుగా గుర్తించారు. మైహోమ్ భూజాలో తొమ్మిదో అంతస్తు నుంచి కిందపడిన మహిళ ఎవరు అన్నదానిపై పోలీసులు ఆరా తీశారు. ఏ ఫ్లాట్ నుంచి పడిందో ఆ ఫ్లాట్లో ఉండే కుటుంబసభ్యురాలు కాదు. ఆ ఫ్లాట్లో ఉండేవారికి పిల్లలు లేరు. వారికి సరోగసి ద్వారా పిల్లలను పుట్టించి ఇచ్చేందుకు ఒప్పందం చేసుకుని ఆమె ఆ ఇంటికి వచ్చినట్లుగా పోలీసులు గుర్తించారు.రూ. పది లక్షలకు డీల్ మాట్లాడుకుని భార్య, భర్త ఇద్దరూ వచ్చి ఆ ఇంట్లో ఉంటున్నారు. డాక్టర్ ట్రీట్మెంట్ ప్రక్రియ నడుస్తోంది. ఇంకా ఐవీఎఫ్ ప్రక్రియ చేయలేదని తెలుస్తోంది. మహిళ చనిపోయిన భవనం తొమ్మిదో అందస్తులో..రెయిలింగ్కు చీరలు కట్టి ఉన్నాయి. ఆ చీరల ద్వారా ఆమె కిందకు దిగేందుకు ప్రయత్నించారని పట్టు తప్పి కింద పడిపోవడం వల్ల చనిపోయారని పోలీసులు అనుమానిస్తున్నారు. ఆమె ఎందుకు పారిపోవాలను కున్నారన్నదానిపై పోలీసులు ఆరా తీస్తున్నారు. ఆమె భర్త కూడా ఆ ఇంట్లోనే ఉంటున్నారు. సరోగసి ప్రాసెస్ కోసమే వచ్చామని అయితే ఇంటి యజమానికి అసభ్యంగా ప్రవర్తిస్తూండటంతో తనభార్య పారిపోవాలనుకుందని కానీ.. పట్టు తప్పి పడి చనిపోయిందని ఆమె భార్య పోలీసులకు చెప్పినట్లుగా తెలుస్తోంది. భారత్లో సరోగసిపైఎన్నో ఆంక్షలు ఉన్నాయి. అయితే కొన్ని ఆస్పత్రులు మాత్రం మహిళలతో సీక్రెట్ గా ఒప్పందాలు చేస్తున్నాయి. ఇలా పిల్లలు పుట్టే అవకాశం లేని దంపతు లకు సరోగసికి ఒప్పందం చేయించారని కానీ ఆ మహిళ పారిపోవడానికి ప్రయత్నించి ప్రాణాలు పోగొట్టుకుందని భావిస్తున్నారు. ఇప్పుడు ఆ మహిళతో ఒప్పందం చేసుకున్న జంటపై కేసులు పెడతారో లేదో స్పష్టత లేదు. అత్యంత లగ్జరీ అపార్టుమెంట్లో అందరూ పలుకుబడి ఉన్నవారే ఉంటారు కాబట్టి.. కేసు క్లోజ్ అవుతుందన్న అంచనాలు వినిపిస్తున్నాయి.

# విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి

కోరుట్ల: విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని విద్యాశాఖ అధికారాలను జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ ఆదేశించారు..మల్లాపూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తోపాటు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంను జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.. మల్లాపూర్ మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. తరగతి గదులను, వంటశాలను, స్టోర్ రూంను తనిఖీ చేశారు. ఫుడ్ ప్రొవిజన్స్ని పరిశీలించారు. నాణ్యమైన భోజనం, పరిసరాల పరిశుభ్రత, విద్యార్థుల ఆరోగ్యం గురించి తగు సలహాలు సూచనలు సూచించారు .భోజనం రోజూ వారి మెను ప్రకారం అందించాలని ఆదేశించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రహరీ గోడ నిర్మాణం మెయిన్ గేట్ కోసం కలెక్టర్ గారి దృష్టికి తీసుకెళ్లగా కలెక్టర్ వెంటనే కావలిసిన ఎక్టిమేషన్ సిద్ధం చేయాలని ఆర్డిఓ కు ఆదేశించారు. పాఠశాల పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని, టాయిలెట్లను శానిటేషన్ చేయించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని,విద్యార్థులకు స్వచ్ఛమైన త్రాగునీరు పాఠశాల నిర్వహణలో కాని, భోజన ఏర్పాట్లలో కాని ఎలాంటి నిర్లక్ష్యం వహించిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు

# చీరలతో సకలాంగ పురుషులు నిరసన

వరంగల్: గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఆరు గ్యారంటీల హామీలను ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ. ఆ ఆరు గ్యారంటీలకు ఫిదా అయిన తెలంగాణ ప్రజానీకం పదేళ్ల తరువాత కాంగ్రెస్ పార్టీకి అధికారాన్ని ఇచ్చారు. అధికారంలోకి రాగానే కాంగ్రెస్ పార్టీ కూడా ఎన్నికల హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ వస్తోంది. ఇందులో భాగంగా మొదటిసారి మహిళలకు ఫ్రీ జర్నీ సదుపాయాన్ని అందుబాటులోకి తీసుకొచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా ఎక్స్ప్రెస్ సర్వీసుల్లో ఉచిత బస్సు ప్రయాణం సదుపాయం కల్పించారు. కేవలం ఆధార్ కార్డు చూపించి రాష్ట్రంలో ఎక్కడైనా ప్రయాణించవచ్చు. దాంతో ఆ పథకానికి మహిళల నుంచి పెద్ద ఎత్తున రెస్పాన్స్ వచ్చింది.ఫ్రీ బస్సు జర్నీకి మహిళల నుంచి పాజిటివ్ స్పందన కనిపిస్తున్నప్పటికీ పురుషుల నుంచి అదే స్థాయిలో విమర్శలు వస్తున్నాయి. ఏ బస్సు చూసినా మహిళలతో నిండికనిపిస్తోంది. దీంతో పురుషులు ఎక్స్ప్రెస్ బస్సుల్లో జర్నీ చేయలేని పరిస్థితి ఉంది. టికెట్ తీసుకుంటున్నప్పటికీ నిలబడి ప్రయాణం చేయాల్సి వస్తోంది. ఎక్కడికైనా వెళ్లాలంటే గంటల తరబడి వేచిచూడాల్సి వస్తోంది. దాని వల్ల సమయం వృథా అవుతోందని ఇప్పటికే చాలా సందర్భాల్లో చెప్పారు. అంతేకాకుండా తమకు కూడా రిజర్వేషన్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఇక పండుగల సీజన్ వచ్చిందంటే ఆ ఇబ్బందులు మరిన్ని ఎక్కువే కనిపిస్తున్నాయి. తప్పని పరిస్థితుల్లో ముందస్తు రిజర్వేషన్ చేసుకోవాల్సిన పరిస్థితులు ఉన్నాయి. లేదంటే ఉరుకులు పరుగులు పెట్టి సీట్లు ఆపుకోవాల్సి వస్తోంది.ఇక.. ఏ బస్సులో అయినా వికలాంగులకు, వృద్ధుల కోసం ఇప్పటికే సీట్లు రిజర్వు చేసి పెట్టారు. ప్రతీ బస్సుల్లోనూ అది రాసి కూడా ఉంటుంది. కానీ.. ఈ ఫ్రీ జర్నీ కారణంగా ఆ నిబంధన ఎక్కడా అమలు కావడం లేదు. వికలాంగులు, వృద్ధులు వచ్చినప్పటికీ సీట్ల నుంచి లేచి వారికి సీట్లు ఇవ్వడం లేదు. సీటు కోసం అడిగితే గొడవకు దిగుతున్న పరిస్థితులు ఉన్నాయి. బస్సుల్లో దివ్యాంగులకు సీట్లు ఇవ్వడం లేదని వరంగల్ జిల్లా వర్ధన్నపేటలోని ఆర్టీసీ బస్టాండులో వినూత్న నిరసనకు దిగారు. ఆర్టీసీ బస్టాండులో వారంతా చీరలు కట్టుకొని ఆందోళన చేశారు. ఈ సందర్భంగా వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు గిద్దె రాజేశ్ మాట్లాడారు. రాష్ట్రప్రభుత్వం అమలు చేస్తున్న మహిళలకు ఆర్టీసి ఉచిత ప్రయాణం దివ్యాంగులకు శాపంగా మారిందన్నారు. ఉచిత ప్రయాణంతో దివ్యాంగులకు బస్సుల్లో సీట్లు దొరకడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలు తమకు కేటాయించిన సీట్లలో కూర్చోవడంతోపాటు దివ్యాంగులను సీట్లను కూడా వదలడం లేదని వాపోయారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి బస్సుల్లో దివ్యాంగులకు ప్రత్యేక సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. లేకుంటే నిత్యం ఈ ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని చెప్పుకొచ్చారు. మరి వీరి అభ్యర్థన మేరకు సీఎం రేవంత్ కానీ, ఆర్టీసీ ఎండీ సజ్జనార్ కానీ స్పందిస్తారో చూడాలి. నిత్యం సోషల్ మీడియాలో యాక్టివ్గా ఉండే సజ్జనార్ స్పందించి సమస్యకు పరిష్కారం చూపుతారని అందరూ అనుకుంటున్నారు.

# అత్యాధునిక వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పించాలి



జయశంకర్ భూపాలపల్లి: వ్యవసాయంలో రైతులకు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించేందుకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహణలో సహకార సంఘాలు చాలా కీలకమని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో బహుళ ప్రయోజన సహకార సంఘాలు ఏర్పాటుపై రెవెన్యూ, సహకార, వ్యవసాయ, ఉద్యాన, మత్స్య, పశు సంవర్ధక, వరంగల్, కరీంనగర్ డిసిసిబి డిజిఎం, ఎజిఎంలతో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా సహకార అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిరుపేదలు, రైతుల సంక్షేమం కోసం నూతన బహుళార్ధ మత్స్య, గొర్రెల పెంపకందారులు, వ్యవసాయ, ఉద్యాన, కల్లుగీత కార్మికులు, మహిళా స్వయం సహాయక సంఘాలు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలో 8 నూతన బహుళ ప్రయోజన సహకార సంఘాలు ఏర్పాటు కు అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. సహకార సంఘాలు ద్వారా రైతులకు ఇన్ పుట్ సబ్సిడీలు అందించి రైతుల ఆర్థికాభివృద్ధికి సహకారాన్ని అందించేందుకు బహుళ ప్రయోజన సహకార సంఘాలు ఏర్పాటు అవశ్యత ఉందని తెలిపారు. జిల్లాలో ప్రస్తుతం సహకార శాఖ ఆధ్వర్యంలో 10 సహకార సంఘాలు న్నాయని, అదనంగా 8 బహుళ ప్రయోజన సహకార సంఘాల ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. రైతులకు సకాలంలో అవసరమైన సేవలు అందించడంలో సహకార సంఘాల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. వ్యవసాయానికి సంబంధించిన ఇన్పుట్ సబ్సిడీలు, క్రెడిట్ సౌకర్యాలు అందించడం ద్వారా రైతులు ఆర్థికంగా బలపడతారని కలెక్టర్ తెలిపారు. ఈ సంఘాల ద్వారా అందించే సబ్సిడీలపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు. జిల్లాలో మత్స్య శాఖ ఆధ్వర్యంలో 123, జిల్లా సొసైటీ 1 లో మత్స్యకారుల సంఘాలు న్నాయని తెలిపారు. అలాగే పశు సంవర్ధక శాఖ పరిధిలో 154 , వ్యవసాయ శాఖ పరిధిలో 8 రైతు ఉత్పత్తి స సంఘాలు ఉన్నట్లు పేర్కొన్నారు. సహకార సంఘాలు ఏర్పాటు వల్ల ఎక్కువ మంది వ్యవసాయ అనుబంధ రంగాలకు సేవలు అందించడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. సహకార బ్యాంకులను బలోపేతం చేయడం ద్వారా ఆర్బిఐ తమ వినియోగదారులకు డోర్-స్టెప్ బ్యాంకింగ్ సేవలను అందించడానికి అవకాశం ఉంటుందని ఆయన పేర్కొ న్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, సహకార శాఖ అధికారి వాల్యానాయక్, వ్యవసాయ అధికారి విజయ భాస్కర్, ఉద్యానవన శాకాధికారి సంజీవరావు, పశుసంవర్ధక శాఖ అధికారి డా కుమారస్వామి, మత్స్య శాఖ అధికారి అవినాష్, కరీంనగర్ డిసిసిబి డిజిఎం బ్రహ్మానందరావు, వరంగల్ డిసిసిబి ఎజిఎం స్రవంతి, నాబార్డు డీడీఎం రవి తదితరులు పాల్గొన్నారు.

# అదిలాబాద్ అడవుల్లో వైల్డ్ డాగ్స్...

అదిలాబాద్: తెలంగాణ అడవులకు, వన్యప్రాణులకు నిలయం. రాష్ట్రంలోని అడవుల్లో వేల రకాల జంతువులు, పక్షులు, క్రిమి కీటకాలు ఉన్నాయి. అదుపైన చేపలు కూడా ఇక్కడి నదలు చెరువులు, రిజర్వాయర్లలో ఉన్నాయి.తెలంగాణ అడవులు జీవ వైవిధ్యానికి నిలయాలు. ఇక్కడి అడవుల్లో వందల రక్షాల జంతువులు, పక్షులు, సరీశృపాలు, క్రిమి కీటకాలు ఉన్నాయి. పర్యావరణ ప్రేమికులు, జంతు ప్రేమికులు ఏటా తెలంగాణలోని అడవుల్లో పర్యటించి అరుదైన కొత్త కొత్త జంతువులు, పక్షులు, సీతాకోక చిలకలు, క్రిమి కీటకాలను గుర్తిస్తున్నారు. ఇక తెలంగాణలోని అనేక ప్రాంతాలకు దేశంలోని వివిధ ప్రాంతాలతోపాటు విదేశాల నుంచి కూడా పక్షులు వలస వస్తున్నట్లు గుర్తిస్తున్నారు. సీజన్లో ఇక్కడే ఉండి సీజన్ ముగియగానే వెళ్లిపోతున్నాయి. అయితే తాజాగా తెలంగాణలోని అడవుల్లో అరుదైన, అంతరించిపోయాయనుకున్న ఇండియన్ వైల్డ్ డాగ్స్ కనిపించాయి. వాటి కదలికల దృశ్యాలు అటవీ శాఖ ఏర్పాటు చేసిన ట్రాప్ కెమెరాల్లో రికార్డు అయ్యాయి.ఇండియన్ వైల్డ్ డాగ్స్( అడవి కుక్కలు) తెలంగాణలో కనిపించాయి. కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లా పెంచికల్ పేట్ అడవుల్లో అరుదైన ఇండియన్ వైల్డ్ డాగ్స సంచారం కెమెరాలకు చిక్కింది. ఓ నీటి క ఉంట వద్ద నీళ్ల కోసం వచ్చిన ఇండియన్ వైల్ డాగ్స్ దృశ్యాలు వైరల్గా మారాయి. కమ్మర్గాం?మురళిగూడ మధ్య అటవీ ప్రాతంలోని చెరువు వద్ద మూడు ఇండియన్ వైల్డ్ డాగ్స్ కనిపించాయి. పెంచికల్ పేట్ రేంజ్ పరిధిలో సుమారు ఐదు నుంచి పది వరకు ఏసియన్ వైల్డ్ డాగ్స్ ఉన్నాయని అటవీశాఖ అధికారులు తెలిపారు. అంతరిపోతున్న జీవజాతుల్లో ఒకటైన వైల్డ్ డాగ్స్కు ఎవరైనా హాని తలపెడితే కఠిన చర్యలు తీసుకుంటామని అటవీశాఖ అధికారులు హెచ్చరించారు.తెలంగాణలోని కృష్ణతీరం నల్లమల్ల, గోదావరి తీరంలోని ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్ జిల్లాల్లోని అడవులు పెద్దపులులు, అరుదైన వన్యప్రాణులకు ఆవాసంగా మారాయి. జీవ వైవిధ్యానికి నిలయంగా నిలుస్తున్నాయి. ఈ క్రమంలో అరుదైన ఇండియన్ వైల్డ్ డాగ్స్దేశంలో పెంచ్ నేషనల్ పార్క్, సత్పురా నేషనల పార్క్, సెంట్రల్ ఇండియాలోని తడోబా నేషనల్ పార్క్, దక్షిణ కర్ణాటకలోని బందీపూర్, నాగర్హోల్ నేషనల్ పార్కుల్లో కనిపిస్తాయి. మధ్య భారత దేశం, పశ్చిమ, తూర్పు హిమాలయాలలో అరుణాచల్ప్రదేశ్, అసోం, మేఘాలయ, పశ్చిమ బెంగాల్లోని అడవుల్లో కూడా వీటిని చూడవచ్చు.

# చెడు వ్యసనాల కోసం గంజాయి అమ్మకం

మెదక్: చెడు వ్యసనాలకు బానిసలై ముగ్గురు యువకులు.. డబ్బు సంపాదించడం కోసం గంజాయి విక్రయించాలని నిర్ణయించుకొన్నారు. కూలీలకు, యువకులకు రెట్టింపు ధరకు గంజాయి విక్రయిస్తూ ఒకసారి జైలుకు వెళ్లి ఇటీవలే బెయిల్పై విడుదలయ్యారు. అయినా వారిలో ఎలాంటి మార్పు రాలేదు. దీంతో పోలీసులు మళ్లీ అరెస్టు చేశారుగజ్వేల్ ఏసీపీ పురుషోత్తం రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం అమ్మదీపూర్ గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ అరికెల శేఖర్ (23), అదే గ్రామానికి చెందిన బోయిని నరేష్(23), సుక్కసారి భాను ప్రసాద్(21) ముగ్గురు స్నేహితులు. వీరు అలవాట్లకు బానిసలై సులువుగా డబ్బులు సంపాదించడం కోసం గంజాయి విక్రయించాలని నిర్ణయించుకున్నారు. ముగ్గురు కలిసి ప్రస్తుతం సిద్దిపేట జిల్లా కొండపాక మండలం సిరిసినగండ్లలో నివసిస్తున్నారుఈ ముగ్గురు కలిసి సిద్దిపేట పరిసర ప్రాంతాలలో ద్విచక్రవాహనాలను దొంగతనం చేశారు. అదే మోటార్ సైకిల్పై భద్రాచలం జిల్లా సీలేరుకు వెళ్లి వర్ధన్ వద్ద 2, 3 సార్లు గంజాయి తీసుకొచ్చారు. గజ్వేల్, అమ్మదీపూర్ చుట్టూపక్కల గ్రామాల కూలీలకు, యువకులకు రెట్టింపు ధరకు విక్రయించారు. దీంతో వీరిని 8 నెలల కిందట గంజాయి అమ్మడానికి వెళ్తుండగా.. సిద్దిపేట త్రీటౌన్ పోలీసులు అరెస్ట్ చేశారు. రిమాండ్కు తరలించారు. ఈ కేసులో ఇటీవలే బెయిల్పై బయటకు వచ్చారుజైలుకు వెళ్లి వచ్చినా.. వారి తీరులో ఎలాంటి మార్పు రాలేదు. మళ్లీ అదే వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు. దీంతో వారం రోజుల కిందట శేఖర్, నరేష్ గంజాయి తీసుకుని రావడానికి సీలేరు వెళ్తున్నామని వారి స్నేహితుడు భాను ప్రకాష్కు ఫోన్ చేశారు. భానుప్రకాష్ పని ఉందని, గంజాయి కావాలని రూ. 7000 శేఖర్కు ఫోన్ పే ద్వారా పంపించాడుక్రమంలో శేఖర్, నరేష్ ఇద్దరు కలిసి స్నేహితుడు బైక్పై సీలేరుకు వెళ్లి వర్ధన్ అనే వ్యక్తి వద్ద రూ. 30,800 ఇచ్చి 20 కిలోల గంజాయి కొనుగోలు చేశారు. మోటార్ సైకిల్పై వస్తే ఎవరైనా పోలీసులు పట్టుకుంటారని భావించి శేఖర్.. ఒక బ్యాగులో 10 కిలోల గంజాయి పెట్టుకొని హైదరాబాద్ వరకు బస్సులో వచ్చాడు. అక్కడి నుండి ఊరికి వచ్చి ఎవరైనా చూస్తారని అనుమానంతో ఊరు బయట గ్రామ శివారులో మల్లన్న సాగర్ కట్ట వద్ద గంజాయిని దాచి పెట్టాడు.గంజాయి కావాలని భాను ప్రసాద్ రాగానే.. అక్కడికి వెళ్లి అందులో నుండి అతనికి 2 కిలోల గంజాయిని ఇచ్చాడు. ఈ క్రమంలో పోలీసులు చాకచక్యంగా శేఖర్, భానుప్రసాద్ అనే ఇద్దరిని పట్టుకొని విచారణ చేపట్టారు. నిందితుల వద్ద నుండి 10 కిలోల గంజాయి, సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. ఇద్దరిని అరెస్టు చేసి రిమాండ్కు తరలించారు. మరో ఇద్దరు నరేష్, వర్ధన్ పరారీలో ఉన్నారు. త్వరలో ఇద్దరు నిందితులను పట్టుకుంటామని ఏసీపీ పురుషోత్తం రెడ్డి స్పష్టం చేశారు.

# డబుల్ డెక్కర్ మెట్రో ట్రైన్స్ రెడీ

హైదరాబాద్: హైదరాబాద్ మెట్రో రైలు కల నెరవేరింది. కానీ నగరమంతా మెట్రో సేవలు విస్తరించేందుకు ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఇక నగరంలో ఏ మూలన నుండైనా రాకపోకలు యమ ఫాస్ట్ గా సాగిపోతాయి. అంతేకాదు.. రెండో దశ మెట్రో ప్రాజెక్ట్ లో భాగంగా మరో గుడ్ న్యూస్ కూడా నగరవాసులకు ఉంది. అదేంటో తెలుసా.. అండర్ గ్రౌండ్ మార్గంలో మెట్రోలో ప్రయాణించే సదుపాయం కూడా రాబోతోంది. ఇప్పటి వరకు ఢిల్లీకి పరిమితమైన ఈ సదుపాయం.. హైదరాబాద్ నగరవాసుల ముందుకు రాబోతోంది. సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ చూపుతుండగా, మెట్రో పరుగులు ఇక నగరవాసులకు మరింత చేరువ కానున్నాయి. హైదరాబాద్ లో మెట్రో రైలు ప్రయాణాన్ని ఇప్పుడసలు ఊహించలేము. పెరిగిన నగర రద్దీ కారణం కాగా, యమ ఫాస్ట్ రవాణా వ్యవస్థలో మెట్రో కీలకంగా మారింది. ఈ నేపథ్యంలో రెండో దశ మెట్రో ప్రాజెక్ట్ పనులను కూడా మరింత వేగంగా పూర్తి చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇప్పటికే మూడు కారిడార్ల ద్వారా నగరవాసులకు మెట్రో సేవలు అందుతుండగా, మరో 5 కారిడార్లు రానున్నాయని చెప్పవచ్చు. 5 కారిడార్ల నిర్మాణానికి 116.4 కిలోమీటర్లు మెట్రో రవాణా సాగుతుండగా, అండర్ గ్రౌండ్ మార్గం కూడా ఇందులో భాగం కానుంది. మియాపూర్ నుండి పటాన్ చెరువు వరకు డబుల్ డెక్కర్, నాగోలు నుండి ఎయిర్ పోర్ట్ వరకు 24 స్టేషన్లు నిర్మించాలని మెట్రో భావిస్తోంది. అయితే ఇక్కడే అండర్ గ్రౌండ్ మార్గం ద్వారా మెట్రో రవాణా సౌకర్యం కల్పించి, నాలుగు స్టేషన్లను తగ్గించాలని కూడా ఆలోచనలో ఉన్నట్లు సమాచారం. ఇప్పటికే మెట్రో రెండోదశమిస్తారనిపై సీఎం రేవంత్ రెడ్డితో మెట్రో రైలు ఎండీ చర్చలు జరపగా, త్వరలోనే కార్యాచరణకు అన్ని సిద్ధం చేసుకున్నట్లు సమాచారం. జనవరి మొదటి వారంలో ఎంజీబీఎస్ నుండి చాంద్రాయణగుట్ట వరకు రెండో దశ పనులు ప్రారంభం కానుండగా, ప్రతి కిలోమీటర్ కి మెట్రో మార్గం నిర్మాణానికి రూ. 318 కోట్లు ఖర్చు అవుతుందని ఎండీ ఎన్.వీ.ఎస్ రెడ్డి తెలుపుతున్నారు. మొత్తం మీద హైదరాబాద్ నగర వాసుల మెట్రో కల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో పూర్తిస్థాయిలో విస్తరించనుందని చెప్పవచ్చు.

# గూగుల్ మ్యాప్ పై కేసు...

ముంబై: ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్రంలో ఇటీవల ఒక కారు ప్రమాదంలో ముగ్గురు మరణించారు. గూగుల్ మ్యాప్స్ చూస్తూ.. కారుని ఒక బ్రిడ్జి మీద నడుపుతుండగా.. అనుకోకుండా ఆ బ్రిడ్జి కొంత భాగం లేదు దీంతో కారు బ్రిడ్జి మీద నుంచి అనూహ్యంగా కింద పడింది. ఈ ప్రమాద సమయంలో కారులో ఉన్న ముగ్గురు యువకులు అక్కడికక్కడే మరణించారు. ఈ ప్రమాదానకి నలుగురు ప్రభుత్వ ఇంజినీర్లు, గూగుల్ మ్యాప్స్ కంపెనీని బాధ్యులుగా చేస్తూ దతాగంజ్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఉత్తర్ ప్రదేశ్ లోని బరేలి ? బుదౌన్ సరిహద్దుల వద్ద ఈ కారు ప్రమాదం జరిగింది. ప్రమాదానికి ముందు ఫరుకాబాద్ జిల్లాకు చెందిన సోదరులు నితిన్ (32), అజిత్ (35), వారి స్నేహితుడు.. మెయిన్ పురి జిల్లాకు చెందిన అమిత్ (40) కారులో నోయిడా నుంచి బరేలిలోని ఫరీద్ పూర్ ప్రాంతానికి పెళ్లి కోసం వెళుతున్నారు. అయితే దారి తెలుసుకోవడానికి ఈ ముగ్గురూ గూగుల్ మ్యాప్స్ ఉపయోగించారు. ఆ మార్గంలో దారి ఉన్నట్లు గూగుల్ మ్యాప్స్ చూపించింది. అందుకే రాంగంగా నదిపైన ఉన్న బ్రిడ్జి మీద నుంచి కారులో బయలుదేరారు. కానీ బ్రిడ్జి సగమే ఉంది. దీంతో కారు నేరుగా నదిలో పడింది. అయితే నదిలో నీరు లేకపోవడం వల్ల కారు పూర్తిగా ధ్వంసమైంది. దీంతో కారులో ఉన్న ముగ్గురూ ప్రాణాలు వదిలారు. ఈ దుర్ఘటనపై విచారణ చేసిన పోలీసులు పబ్లిక్ వర్క్ డిపార్ట్‌మెంట్ (పిడబ్లుడి) కు చెందిన ఇద్దరు అసిస్టెంట్ ఇంజినీర్లు, ఇద్దరు జూనియర్ ఇంజినర్లపై విధులలో నిర్లక్ష్యం చేసిందుకు కేసు నమోదు చేశారు. అలాగే స్థానికంగా గూగుల్ కంపెనీల ప్రతినిధి పేరు కూడా కేసులో నిందితుడిగా నమోదు చేశారు. బుడైన్ జిల్లా కలెక్టర్ నిధి శ్రీవాస్తవ మాట్లాడుతూ.. "భారతీయ న్యాయ సంహిత సెక్షన్ 105 ప్రకారం.. నలుగురు పిడబ్లుడి ఇంజినీర్లపై కేసు నమోదు చేశాం, మరో గూగుల్ కంపెనీ అధికారి కూడా ఈ కేసులో నిందితుడిగా ఉన్నారు " ఆమె తెలిపారు. పిడబ్లూడి శాఖ, సేతు నిగం డిపార్ట్‌మెంట్లకు అన్ని రోడ్లు, బ్రిడ్జీలు, ఫ్లైఓవర్లు, అండర్ పాస్‌లు పరిశీలించి.. ఇలాంటి ప్రమాదాలు జరగకుండా నివారించే విధంగా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశామని ఆమె అన్నారు. ఈ ఘటనపై ఫరీద్ పూర్ పోలీస్ అధికారి ఆశుతోష్ శివం స్పందించారు. "ఈ రాంగంగా నదిపై ఉన్న బ్రిడ్జి కొంత భాగం గత సంవత్సరం వచ్చిన వరదల్లో కొట్టుకుపోయింది. అయిదే అప్పటి నుంచి బ్రిడ్జిపై హెచ్చరికలు సూచించే ఎలాంటి బోర్డులు పెట్టడం లేదా బ్రిడ్జి మూసేయం లాంటి చర్యలు అధికారులు చేపట్టలేదు. అలా చేసి ఉంటే ఈ ప్రమాదం జరిగేది కాదు." అని అన్నారు. గూగుల్ కంపెనీ స్థానిక ప్రతినిధి కారు ప్రమాద ఘటన గురించి మాట్లాడారు. "చనిపోయిన వారి కుటుంబాల పట్ల గూగుల్ సంస్థకు సానుభూతి ఉంది. మేము విచారణ ప్రక్రియలో పోలీసు అధికారులతో అన్ని విధాలుగా సహకరిస్తాం" అని చెప్పారు. 2023 సంవత్సరం కేరళలో కూడా ఇద్దరు డాక్టర్లు కారు డ్రైవింగ్ సమయంలో గూగుల్ మ్యాప్స్ అనుసరిస్తూ పెరియార్ నదిలో పడ్డారు. ఈ కారు ప్రమాదంలో కూడా ఇద్దరూ మరణించారు.

# జనవరి నుంచి మెట్రో పనులు...

హైదరాబాద్: హైదరాబాద్ మెట్రో రైల్ విస్తరణలో భాగంగా రెండో దశ ప్రాజెక్ట్‌ను ముందుకు తీసుకెళ్లడానికి రాష్ట్ర ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది. ప్రస్తుతం మూడు కారిడార్లలో మెట్రో సేవలు అందుబాటులో ఉండగా.. ప్రతిరోజూ దాదాపు 5 లక్షల మంది ప్రయాణికులు రాకపోకలు సాగిస్తున్నారు. నగరం ఓ మూల నుంచి మరో మూలకు వెళ్లాలనుకునేవారు సౌకర్యవతంగా, వేగంగా ఉండటంతో మెట్రోలను ఆశ్రయిస్తున్నారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వం మెట్రో విస్తరణకు సిద్ధమైంది. మెట్రో విస్తరణపై ముఖ్యమంత్రి రేవంత్రెడ్డితో సుదీర్ఘంగా చర్చించామని మెట్రోరైలు ఎండీ ఎన్వీఎస్‌రెడ్డి అన్నారు. రెండో దశలో ఆరు కారిడార్లతో 116.4 కి.మీ మెట్రోకు ప్రణాళిక రచించామని తెలిపారు. ప్రస్తుతం ఐదు కారిడార్లకు డీపీఆర్ సిద్ధం చేసి కేంద్రానికి పంపించామన్నారు. అయితే నగరానికి ఉత్తరం వైపున ఉన్న మేడ్చల్ ప్రాంతానికి మెట్రో విస్తరణ లేకపోవటం ఆ ప్రాంతవాసులను నిరాశకు గురి చేస్తోంది. ఇప్పుడు ఆ ప్రాంతం నుంచి మెట్రో కావాలనే డిమాండ్ తాజాగా తెరపైకి వచ్చింది. ఐదు కొత్త కారిడర్ల విషయానికి వస్తే నాగోల్-శంషాబాద్ ఎయిర్‌పోర్ట్, రాయదుర్గ్-కోకాపేట్, ఎంజీబీఎస్-చంద్రాయణగుట్ట, మియాపూర్-పటాన్‌చెరు, ఎల్‌బీనగర్-హయత్‌నగర్ ఉన్నాయి. మియాపూర్ నుంచి పటాన్‌చెరు వరకు అవకాశం ఉన్న చోట డబుల్ డెక్కర్ నిర్మిస్తారు. చంద్రాయణగుట్ట జంక్షన్ వల్ల పాతబస్తీ మరింత అభివృద్ధి చెందనుంది. ఇక నాగోలు నుంచి ఎయిర్‌పోర్ట్ వరకు 24 స్టేషన్లు నిర్మించాలనుకున్నారు. అయితే నాలుగు స్టేషన్లు తగ్గించి 20 స్టేషన్లు నిర్మించే ఆలోచనలో ఉన్నారు. ఎయిర్‌పోర్టు సమీపంలో 1.06 కి.మీ. మేర అండర్ గ్రౌండ్ మార్గం నిర్మించనున్నారు. రెండో దశ మెట్రోను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్మిస్తున్నాయన్నారు మెట్రోరైలు ఎండీ ఎన్వీఎస్‌రెడ్డి. పాతబస్తీలో 1100 ఆస్తులు సేకరించాలని, భూసేకరణకే పెద్ద ఎత్తున నిధులు ఖర్చవుతుందని అన్నారు. రెండో దశలో ప్రతి కిలో మీటరుకు రూ. 318 కోట్లు ఖర్చు అవుతుందన్నారు. మెట్రో స్టేషన్ల పేర్ల విషయంలో ప్రజాభిప్రాయాలను పరిగణలోకి తీసుకుంటామన్నారు. అలాగే మెట్రో విస్తరణలో మత పరమైన ఏ నిర్మాణాలు కూల్చకుండా జాగ్రత్తలు తీసుకుంటామని తెలిపారు ఎన్వీఎస్‌రెడ్డి. ముంబై, చెన్నైలో లక్షల కోట్లు ఖర్చు చేసి మెట్రో రైల్ ప్రాజెక్టును విస్తరిస్తున్నారని దురదృష్టవశాత్తు మన నగరంలో విస్తరణ లేని కారణంగానే మూడవ స్థానంలో ఉన్నామని తెలిపారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే, మూడవ అతి పెద్ద మెట్రో నెట్వర్క్‌గా హైదరాబాద్ మెట్రో నెట్వర్క్ అవతరిస్తుందని వెల్లడించారు. మొత్తంగా రెండోదశంలో నిర్మించేందుకు ప్రతిపాదించిన మెట్రో మార్గం.. పలు ప్రత్యేకతల సమాహారంగా ఉండబోతోంది. అయితే.. ఎంజీబీఎస్ నుంచి చాంద్రాయణగుట్ట వరకు హైదరాబాద్ మెట్రో రైలు ఫేజ్-2 పనులు జనవరి మొదటి వారం నుంచి ప్రారంభం కానున్నాయి.

# మంథనిలో ఈవ్ టిజర్ల బెడద

**-ఇబ్బందులు పడుతున్న విద్యార్థినులు**
**-పట్టించుకోని పోలీసులు**
**-ఏదైనా అవాంచనీయ సంఘటనలు జరిగితే ఎవరిది బాధ్యత**




మంథని: నియోజకర్గ కేంద్రమైన మంథనిలో ఈవ్ టీజింగ్ కు పాల్పడుతున్న యువత ఆగడాలు రోజూ రోజుకీ శ్రుతి మించుతున్నాయ్. మంథని పట్టణానికి నిత్యం వందల సంఖ్యలో విద్యార్థులు వివిధ ప్రాంతాల నుంచి రాకపోకలు సాగిస్తున్నారు. పట్టణంలో సుమారు పదికి పైగా పాఠశాలలు, రెండు ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, రెండు డిగ్రీ కళాశాలలో ఉన్నాయి. వీరిలో సగానికి పైగా అమ్మాయిలు విద్యనభ్యసిస్తున్నారు. స్థానిక బస్టాండులో మొదలైన ఈ ఆకతాయిల వేధింపులు విద్య సంస్థల వద్దకు వెళ్ళే దాకా కొనసాగుతున్నాయని బాధితులు వాపోతున్నారు. పట్టణంలోనీ పలు వీధుల్లో సైతం వేధింపులు కొనసాగుతుండటంతో ఒంటరిగా వెళ్లాలంటేనే జంకుతున్నారు. ఉదయం విద్యాసంస్థలు మొదలయ్యే సమయంలో ద్విచ్రవాహనంపై ముగ్గురు చొప్పున ఆకతాయిలు తిరుగుతూ ఈలలు, కేరింతలతో విద్యార్థినులను కామెంట్లు చేస్తున్నారు. శబ్దాలు వచ్చేలాగా వాహనాలతో వచ్చిన సైలెన్సర్లను మార్చడం రయ్‌రయ్ మంటూ వెళ్తూ జనసంచారం ఉండే ప్రాంతాలల్లో ఫట్‌ఫట్ ధాంధాం మంటూ దడ పుట్టించేలా పెద్దపెద్ద శబ్దాలు చేస్తూ విద్యార్థినిలను, ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. మళ్ళీ అదే బ్యాచ్ సాయంకాలం నాలుగు, ఐదు గంటల మధ్య అదే విధంగా ప్రవర్తిస్తున్న తీరు పట్ల విద్యార్థినులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఈవ్ టీజింగ్ పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అలాంటి వారి వివరాలూ తెలపాలని పాఠశాలలు, కళాశాలల్లో అవగహన కార్యక్రమాలు చెప్పట్టే పోలీసులు ఒక్క ఆకతాయినీ పట్టుకోవడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. తమకు అవగహన కల్పిస్తే ఏం లాభం లేదని, తమ వెంట పడి వేధించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని విద్యార్థినులు కోరుతున్నారు. గతంలో కొన్ని సార్లు పోలీసులు విద్యా సంస్థల వద్ద నిఘా పెట్టినప్పటికీ అదీ కంటి తుడుపు చర్యలుగా మిగిలాయి. పోలీసులు యూనిఫాం లో కనపడగానే ఆకతాయిలు తమ రూట్ లను మార్పు చేసుకుని అదనుగా ఉన్న సమయంలో మళ్లీ అదే విధంగా రెచ్చిపోతున్నారు. రేపు ఏదైనా జరగరాని సంఘటన చోటు చేసుకుంటే ఎలా అనే ఆందోళన తల్లిదండ్రుల్లో నెలకొంది. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగక ముందే పోలీసులు తగిన చర్యలు తీసుకోవాలని విద్యార్థినులు కోరుతున్నారు.

# కుంభమేళకు సిద్ధమవుతున్న అలహాబాద్

లక్నో: కుంభమేళా అనేది భారతీయ సంస్కృతికి సంబంధించిన ఒక ప్రధాన మతపరమైన, సాంస్కృతిక కార్యక్రమం. ఇది ప్రతి 12 సంవత్సరాలకు ఒక నిర్దిష్ట ప్రదేశంలో నిర్వహించబడుతుంది. ఇది ప్రత్యేకంగా నాలుగు ప్రధాన ప్రదేశాలలో ప్రయాగ్‌రాజ్ (అలహాబాద్), హరిద్వార్, ఉజ్జయిని, నాసిక్‌లలో నిర్వహించబడుతుంది. ఈ కుంభ మేళా సమయంలో స్నానం చేస్తే మోక్షం లభిస్తుందని నమ్మకం. హిందూ మత పరమైన దృక్కోణంలో కుంభమేళా చాలా ముఖ్యమైనది. ఇది ప్రతి 12 సంవత్సరాలకు ఎందుకు వస్తుంది అనే దానితో ముడిపడి ఉన్న లోతైన నమ్మకాలు, పురాణాలు ఉన్నాయి. ఈ రోజు వాటి గురించి వివరంగా తెలుసుకుందాం..ప్రతి 12 సంవత్సరాలకు ఒకసారి మహా కుంభమేళా ఎందుకు నిర్వహించబడుతుందనే దాని వెనుక అనేక మత విశ్వాసాలు ఉన్నాయి. కుంభమేళా మూలం సముద్ర మథనానికి సంబంధించిన పౌరాణిక కథతో ముడిపడి ఉందని నమ్మకం. దేవతలు, రాక్షసులు కలిసి సముద్రాన్ని మథనం చేసినప్పుడు అమృతం ఉద్భవించింది. ఈ అమృతాన్ని పొందడానికి దేవతలు, రాక్షసుల మధ్య 12 దివ్య రోజుల పాటు యుద్ధం జరిగింది. ఈ 12 దివ్య రోజులు భూమిపై 12 సంవత్సరాలకు సమానమని నమ్మకం. ఈ సమయంలో అమృత భాండం నుంచి కొన్ని చుక్కలు 12 ప్రదేశాలలో పడ్డాయని.. ఆ అమృత బిందువులు నాలుగు భూమిపై పడ్డాయని కూడా నమ్ముతారు. కనుక ఈ ప్రదేశాల్లో కుంభమేళా నిర్వహిస్తారు. జ్యోతిష్య శాస్త్రం ప్రకారం గురు గ్రహం 12 సంవత్సరాలలో 12 రాశుల చుట్టూ తిరుగుతుంది. గురు గ్రహం ఒక నిర్దిష్ట రాశిలో ఉన్నప్పుడు అదే సమయంలో కుంభమేళా నిర్వహించబడుతుంది.

**మహా కుంభమేళా 2025 స్నానం చేసేందుకు ముఖ్యమైన తేదీలు**

- మొదటి రాజ స్నానం 13 జనవరి 2025న పుష్య పౌర్ణమి రోజున నిర్వహించనున్నారు.

డబ్బులకు ఇబ్బందా.. నెమలి ఈకను ఇంట్లో ఈ దిశలో పెట్టి చూడండి

- రెండవ రాజ స్నానం మకర సంక్రాంతి 14 జనవరి 2025 రోజున చేస్తారు.
- మూడవ రాజ స్నానం 2025 జనవరి 29న మౌని అమావాస్య రోజున చేస్తారు.
- నాల్గవ రాజ స్నానం వసంత పంచమి, 3 ఫిబ్రవరి 2025 రోజున చేస్తారు.
- ఐదవ రాజ స్నానం మాఘ పూర్ణిమ, 12 ఫిబ్రవరి 2025 రోజున చేస్తారు.
- 2025 ఫిబ్రవరి 26న మహాశివరాత్రి రోజున చివరి రాజ స్నానం చేస్తారు.

**2025లో మహా కుంభ మేళా ఎప్పుడు నిర్వహిస్తారంటే..**

ఈ సంవత్సరం మహా కుంభ మేళా 13 జనవరి 2025 నుంచి ప్రయాగ్‌రాజ్‌లో ప్రారంభం కానుంది. మహా కుంభ మేళా సమయంలో సంగమంలో స్నానం చేయడం వల్ల పుణ్యఫలితాలు లభిస్తాయని నమ్మకం. 12 ఏళ్ల తర్వాత ప్రయాగ్‌రాజ్‌లో మహా కుంభ మేళా నిర్వహించనున్నారు. మహా కుంభ మేళా 2025 ఫిబ్రవరి 26న మహా శివరాత్రి రోజున ముగుస్తుంది. కుంభమేళా సమయంలో పవిత్ర నదులలో స్నానం చేస్తే మోక్షం లభిస్తుందని నమ్మకం. ఈ సమయంలో ఈ నదుల నీరు అమృతం వలె స్వచ్ఛంగా మారుతుందని నమ్ముతారు. కుంభమేళాలో స్నానం చేయడం వల్ల సకల దేవతల ఆశీస్సులు లభిస్తాయని నమ్ముతారు. కుంభమేళాలో స్నానం చేయడం వల్ల సమస్త పాపాలు నశించి మోక్షం లభిస్తుంది. కుంభమేళా సందర్భంగా లక్షలాది మంది భక్తులు పవిత్ర నదుల్లో స్నానాలు ఆచరిస్తారు. ప్రయాగ్‌రాజ్ (అలహాబాద్) లో నిర్వహించే కుంభమేళాలో రాయల్ స్నానానికి ప్రత్యేక ప్రాముఖ్యత ఉంది. గంగా, యమునా, సరస్వతి నదులు ఇక్కడ కలుస్తాయి కనుక ఈ ప్రాంతానికి ప్రత్యేక మతపరమైన ప్రాముఖ్యత ఉంది. మత విశ్వాసాల ప్రకారం ఇక్కడ స్నానం చేయడం వల్ల విశేష పుణ్యం లభిస్తుంది.

# ఒక్క విద్యార్థికి ఒక టీచర్...

ఖమ్మం: ప్రైవేట్ విద్యా సంస్థలు ఇబ్బడి ముబ్బడిగా పెరిగిపోతున్నాయి. తల్లిదండ్రులు ఇంగ్లీష్ మీడియం విద్య కోసం ప్రైవేట్ స్కూల్స్‌లో తమ పిల్లల్ని చదివించడానికి ఎక్కువ మొగ్గు చూపుతున్నారు. దీంతొ రాను రాను ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు సంఖ్య తగ్గిపోతోంది. దీంతో విద్యార్థులు లేని చోట ప్రభుత్వ పాఠశాలలను మూసివేయడం.. తక్కువ విద్యర్థులు ఉన్న స్కూళ్లను? వేరే పాఠశాలల్లో విలీనం చేస్తున్నారు. కాగా ఖమ్మం జిల్లాలోని ఓ ప్రభుత్వ పాఠశాలలో ఓ స్టూడెంట్.. ఒక టీచర్ మాత్రమే ఉన్నారు. ఆ గ్రామంలో 1 నుంచి 7 వ తరగతి వరకు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉన్నప్పటికీ.. ఈ విద్యా సంవత్సరంలో ఒక్క విద్యార్థిని మాత్రమే జాయిన్ అయ్యారు. ఖమ్మం జిల్లా వైరా మండలం నారపనేనిపల్లి గ్రామంలో ఉంది. ఈ గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో 1వ తరగతి నుండి 7వ తరగతి వరకు చదువుకునే సౌలభ్యం ఉంది. అయితే ఈ పాఠశాలలో ఇదే గ్రామానికి చెందిన ఒకే ఒక్క విద్యార్థిని కీర్తన 4వ తరగతి చదువుతుంది. ఈ ఒక్క విద్యార్థిని కోసం ప్రభుత్వం ఒక టీచర్‌ను నియమించింది. ఆ టీచర్‌కు నెలవారి ప్రభుత్వ జీతం రూ. 1,01,167 (అన్ని అలవెన్సులతో కలిపి) చొప్పున ప్రభుత్వం చెల్లిస్తోంది. ఈ ఖర్చు 12 నెలలకు రూ. 12.14 లక్షలు అవుతుంది. అదే విధంగా ఒక్క విద్యార్థిని కోసం వంట వండేందుకు ప్రభుత్వం వంట మనిషికి నెలకు మనిషికి నెలకు 3000 రూపాయలు చొప్పున చెల్లిస్తుంది. అంటే 10 నెలలు 30 వేల రూపాయలన్న మాట. ఇక పారిశుద్ధ్య కార్మికురాలికి నెలకు 3000 చొప్పున 10 నెలలకు 30 వేల రూపాయలు చెల్లిస్తున్నారు. అంతేకాకుండా ప్రభుత్వం స్కూల్ మెయింటైన్ గ్రాంట్ కింద రూ. 5000, స్పోర్ట్స్ గ్రాంట్ కింద మరో రూ. 5000 మంజూరు చేస్తుంది. అన్ని లెక్కలు కలిపి ఈ ఒక్క విద్యార్థినిపై ప్రభుత్వం ఈ విద్యా సంవత్సరం సుమారు 12.84 లక్షల రూపాయలను ఖర్చు చేస్తోంది. అయితే ఆ ఒక్క విద్యార్థిని పాఠశాలకు హాజరు కాకపోతే ఆ రోజు ఉపాధ్యాయురాలు ఖాళీగా ఉండాల్సి వస్తుంది. అయితే ఈ వ్యవహారంలో భిన్న వాదనలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వం ఒక్క విద్యార్థిని విద్య కోసం రూ. 12.84 లక్షలు ఖర్చు చేయటం ఏమిటని కొందరు అంటున్నారు.. ఆ విద్యార్థిని తల్లి తండ్రులు మాత్రం తమ కూతురును ప్రభుత్వ పాఠశాలలోనే చదివించాలని కృత నిశ్చయం ఉన్నారు. ప్రవేట్ స్కూల్‌లో చదివించే స్థోమత అందరికీ ఉండదని చెబుతున్నారు. దీంతో ఒక్క విద్యార్థి, ఒక్క టీచర్‌తోనే ప్రస్తుతం స్కూల్ రన్ అవుతోంది.

# 10 రోజుల్లో భవన నిర్మాణాలకు అనుమతులు

హైదరాబాద్: భవన నిర్మాణాలు, లే అవుట్ల అనుమతుల ప్రక్రియపై హెచ్ఎండీఏ కీలక ప్రకటన చేసింది. అప్లికేషన్లను ఎప్పటికప్పుడు పరిష్కరించే దిశగా ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు తెలిపింది. అప్లికేషన్ల పరిష్కారం ఆలస్యం అవుతుందని వస్తున్న వార్తల్లో వాస్తవం లేదని తెలిపింది. ఈ మేరకు పలు ముఖ్య వివరాలను ప్రస్తావించింది. భవన నిర్మాణాలు, లే అవుట్ల అనుమతుల కోసం వచ్చే అప్లికేషన్లను ఎప్పటికప్పుడు పరిష్కరించేదిశగా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ఊఓఆం స్పష్టం చేసింది. ఏ ఒక్క అధికారి దగ్గరైనా సరే 10 రోజులకు మించి నిలిపివేయకుండా ప్రక్రియ ముందుకు సాగుతుందని స్పష్టం చేసింది. హెచ్ఎండీఏ పరిధిలో అప్లికేషన్ల పరిష్కారం ఆలస్యం అవుతుందని వచ్చిన వార్తలను తోసిపుచ్చింది. హెచ్ఎండీఏలో అప్లికేషన్ల సంఖ్య చాలా తగ్గిందని, వాటి క్లియరెన్స్ ప్రక్రియ కూడా నెమ్మదిగా సాగుతున్నదని పలు వార్తలు వచ్చాయని? కానీ అవేమి నిజాలు కాదని ఊఓఆం స్పష్టం చేసింది. అనుమతుల ప్రక్రియ గతంలో పోలిస్తే వేగవంతమైందని తెలిపింది. అధికారుల నుంచి ఎలాంటి వివరాలు తీసుకోకుండా తప్పుడు వార్తలు ప్రచురించడం సరికాదని పేర్కొంది. గతడాదితో పోలిస్తే అప్లికేషన్ల సంఖ్య కూడా పెరిగిందని హెచ్ఎండీఏ వెల్లడించింది. నిత్యం సమీక్షలతో వాటిని పరిష్కరించేందుకు అధికార యంత్రాంగం పనిచేస్తోందని గుర్తు చేసింది. ఈ విషయంలో ఎక్కడా నిర్లక్ష్యం జరుగడం లేదని తెలిపింది.

హెచ్ఎండీఏ ప్రస్తావించిన కీలక అంశాలు:

2023తో పోలిస్తే పెరిగిన కొత్త అప్లికేషన్ల సంఖ్య పెరిగింది.

2023 జూన్- అక్టోబర్ మధ్యతో పోలిస్తే 39 శాతం ఎక్కువగా అప్లికేషన్లు వచ్చాయి.

2023తో పోలిస్తే ఈ ఏడాది 14.4 శాతం పెరిగిన అప్లికేషన్ల పరిష్కారం లభించింది.

ఊఓఆంకు వచ్చిన అప్లికేషన్లపై ప్రతి వారం సమీక్ష జరగుతుంది.

ప్రతి బుధవారం ప్రత్యేకంగా అధికారుల వారీగా దరఖాస్తుల పరిష్కారంపై మెట్రోపాలిటన్ కమిషనర్ సమీక్ష?స్తున్నాం. ప్రతి ఫైల్ పై ప్రత్యేకమైన శ్రద్ధ, ఏ ఫైల్ అయినా సరే ఏ ఒక్క అధికారి దగ్గర 10 రోజులకు మించి నిలిపివేయకుండా చర్యలు చేపట్టాం. పెండింగ్ అప్లికేషన్లను క్లియర్ చేసేందుకు అక్టోబర్ చివరి వారంలో ప్రత్యేక డ్రైవ్ చేపట్టడం జరిగింది. ఫలితంగా పెండింగ్ అప్లికేషన్ల లేకుండా చర్యలు చేపట్టడం జరిగింది.

2023 సంవత్సరం జూన్ నుంచి అక్టోబర్ వరకు 1356 కొత్త అప్లికేషన్ల స్వీకరణ జరిగింది.

2024 సంవత్సరం జూన్ నుంచి అక్టోబర్ వరకు ఏకంగా 1884 అప్లికేషన్లు అందాయి.

గతేడాదితో పోలిస్తే ఏకంగా 39 శాతం ఎక్కువగా దరఖాస్తుల స్వీకరణ జరిగింది.

2023 సంవత్సరం జూన్ నుంచి అక్టోబర్ వరకు పరిష్కరించిన అప్లికేషన్లు 2038.

2024 సంవత్సరం జూన్ నుంచి అక్టోబర్ వరకు 2332 అప్లికేషన్లకు పరిష్కారం.

గతేడాదితో పోలిస్తే 14.4 శాతం ఎక్కువగా దరఖాస్తుల పరిష్కారం.

2023 నవంబర్ లో 267 కొత్త అప్లికేషన్లు వస్తే 2024 నవంబర్ 16 వ తేదీ వరకు వచ్చిన కొత్త అప్లికేషన్లు 208. గతేడాదితో పోలిస్తే 46.1 శాతం వృద్ధి నమోదైంది.

2023 నవంబర్ లో పరిష్కరించిన అప్లికేషన్ల సంఖ్య 427గా ఉంటే.. 2024 నవంబర్ 16వ తేదీ వరకు పరిష్కరించిన అప్లికేషన్ల సంఖ్య 304గా ఉందని ఊఓఆం వివరించింది.

# రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలి

**జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**

కోరుట్ల: ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అన్నారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.. మల్లాపూర్ మండలంలోని ముత్యంపెట్ కుస్తాపూరు గ్రామంలో పాక్స్ మరియు ఐకేపీ సెంటర్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రమును కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ధాన్యం ఎంత మొత్తంలో వస్తుంది, ధాన్యానికి సంబంధించిన తేమ ఏ విధంగా ఉందని పరిశీలించారు. అలాగే ధాన్యాన్ని తీసుకొని దాని మ్యాచర్ ఏ విధంగా ఉంది ఎలక్ట్రిక్ కాంట లను మరియు ప్యాడిక్లీనర్ మిషన్ పనిచేసే విధానం పరిశీలించారు. ట్యాబ్ డేటా ఎంట్రీ వేగవంతం పెంచాలని రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని అన్నారు ధాన్యం ఎంత వరకు కొనుగోలు చేశారు ఇంకా ఎంతవరకు ధాన్యాన్ని కొనుగోలు చేయాలని అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని. తేమ వచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని అలాగే సన్నం రకం ధాన్యాన్ని కి ప్రభుత్వం ఇస్తున్న 500 బోనస్ ధాన్యం కొనుగోలు చేసిన రైతులకు ఎప్పటికప్పుడు వారి ఖాతాలు బోనస్ ని జమ చేయాలని. అలాగే మిగతా రైతులకు ప్రభుత్వ సెంటర్ల ద్వారా ధాన్యాన్ని కొనుగోలు చేసేలా అవగాహన కల్పించాలని అన్నారు .ఎప్పటికప్పుడు ధాన్యాన్ని కొనుగోలు చేస్తూ వేగవంతంగా రైస్ మిల్లులకు తరలించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మెట్పల్లి ఆర్డిఓ,శ్రీనివాస్, డిఆర్డిఓ, రఘు వరుణ్,ఎమ్మార్వో సివిల్ సప్లై అధికారులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలి

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**-17తేమ శాతం రాగానే ధాన్యం కొనుగోలు చేయాలి**

**-కొనుగోలు చేసిన ధాన్యం వివరాల ట్యాబ్ ఎంట్రీ 100 శాతం పూర్తి చేయాలి**

**-మంథని మండలంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్**



మంథని: ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు మధ్యాహ్న భోజనం కింద నాణ్యమైన ఆహారం అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంథని మండలంలో విస్తృతంగా పర్యటించారు. మంథని మండలంలోని నాగారం పి.పి.సి,కన్నాల పి.పి.సి ,గుంజపడుగు పి.పి.సి, జడ్పీ హెచ్ఎస్ స్కూల్ , చిల్లపల్లి ఐ .కే. పి. గ్రామాలలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యం నాణ్యతను నిరంతరం పరిశీలించాలని, ధాన్యం తేమ శాతం 17 రాగానే వెంటనే కొనుగోలు చేసి, సెంటర్ కు కేటాయించిన రైస్ మిల్లులకు త్వరితగతిన తరలించే లా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. 100% కొనుగోలు చేసిన ధాన్యం వివరాల ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. కన్నాల గుంజపడుగు గ్రామాలలోని సెంటర్ లను ఈరోజు సాయంత్రం లోపు లిఫ్ట్ చేయాలనీ, వర్షం వస్తే ఇబ్బంది అవుతుంది కాబట్టి వెంటనే పంపాలని ఆదేశించారు. రైస్ మిల్లుల వద్ద ఎటువంటి కోతలు లేకుండా చూడాలని అన్నారు.మంథని మండలం గుంజపడుగు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు అందించే ఆహారంలో నాణ్యమైన పదార్థాలు మాత్రమే వాడాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. పాఠశాలల్లో ఉన్న సరుకులను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడారు. మధ్యాహ్నం భోజనం కింద పిల్లలకు అందించే ఆహారం నాణ్యతతో ఉండాలని, పాఠశాలకు సరుకులు వచ్చే సమయంలో నాణ్యతను పరిశీలించి స్వీకరించాలని కలెక్టర్ అధికారులకు తెలిపారు. పిల్లలకు అందించే ఆహారం పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎటువంటి పొరపాట్లు జరగడానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ పర్యటనలో అగ్రికల్చర్ ఏ.డి.అంజనీ, సిబ్బంది నరేష్, పద్మ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# క్షయ వ్యాధి నివారణకు కృషి చేయాలి.

జయశంకర్ భూపాలపల్లి: క్షయ వ్యాధి నియంత్రణ చర్యల్లో జయశంకర్ భూపాలపల్లి జిల్లా రాష్ట్ర స్థాయిలో 32 వ స్థానంలో ఉన్నదని దీనిని ఇంప్రూవ్ చేయాలని జిల్లా వైద్యాధికారి డా.మధుసూదన్ వైద్య సిబ్బందిని ఆదేశించారు. జిల్లా వైద్యాధికారి కార్యాలయంలో క్షయ వ్యాధి నియంత్రణ చర్యలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... మొగుళ్ళపల్లి అంబటిపల్లి, భూపాల్ పల్లి, వెలిశాల, ఒడితల ప్రాథమిక ఆరోగ్యం కేంద్రాల్లో క్షయ వ్యాధి లక్షణాలు ఉన్న వ్యక్తులను గుర్తించి పరీక్షలు చేయాలని ఆదేశించారు. నిర్దేశించిన టార్గెట్ సాధించాలని తెలిపారు. వ్యాధి నిర్ధారణలో స్పూటం పరీక్ష ముఖ్యమని స్పూటం సేకరణలో క్వాలిటీ అండ్ క్వాంటిటీ మెయింటైన్ చేయాలని ఆయన స్పష్టం చేశారు. డిసెంబర్ 2వ తేదీ నుండి లెప్రసీ ప్రోగ్రాం ప్రారంభం అవుతుందని, ప్రతి ఇంటిని సందర్శించి మొద్దు బారిన, స్పర్శ లేని మచ్చలున్న వ్యక్తులను గుర్తించి పరీక్షలు చేయాలని తెలిపారు. క్షయ లక్షణాలున్నట్లు గుర్తించిన వ్యక్తులకు తక్షణమే వైద్య సేవలు అందే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్లు



డాక్టర్ శ్రీదేవి, ఉమాదేవి, ప్రమోద్ కుమార్, డెమో శ్రీదేవి, ఏపీ ఎం ఓ, పి హెచ్ సి మెడికల్ ఆఫీసర్లు, ఎస్ టి ఎస్ లు, సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

# అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలి

**ఎస్పీ అఖిల్ మహాజన్**

రాజన్న సిరిసిల్ల ప్రతినిధి: జిల్లా పోలీస్ కార్యాలయం నందు గల మినీ కాన్ఫరెన్స్ హాలులో సిరిసిల్ల సబ్ డివిజన్ పోలీస్ అధికారులతో నేర సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేసిన జిల్లా ఎస్పీ ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ. ప్రతి కేసులో క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ద్వారా నేరస్తులకు శిక్ష పడే విధంగా చేసి బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు. కేసుల విచారణలో జాప్యం చేయకుండా పోలీస్ అధికారులంతా బాధ్యతగా వ్యవహరించాలని, పెండింగులో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ బాధితులకు న్యాయం చేకూరేలా పనిచేయాలని తెలిపారు. ప్రాసిక్యూషన్ లో భాగంగా కోర్టు జారిచేసిన నాన్ బెయిలబుల్ వారెంట్లను నిందితులపై లేదా తప్పించుకుని తిరుగుతున్న నేరస్తులపై అమలుపరచ డానికి అధికారులు అందరూ కృషి చేయాలని సూచించారు. ప్రతి పోలీస్ పోలీస్ స్టేషన్ల పరిధిలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులను గుర్తించి వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తూ చర్యలు తీసుకోవాలని, నిషేధిత గంజాయి, పీడీఎస్ బియ్యం అక్రమరవాణా, జూదం లాంటి కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా గంజాయి రవాణా చేసే వ్యక్తులతో పాటు గంజాయిని సేవించే వారిని గుర్తించి కేసులు నమోదు చేసి కఠినచర్యలు తీసుకోవాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి బ్లాక్ స్పాట్స్, వాటి నివారణకై సంబంధిత అధికారులతో సమన్వయం పాటిస్తూ ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. ట్రాఫిక్ నియమాలను పాటించకుండా మద్యం సేవించి వాహనాలను నడుపుతూ, ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ రోడ్డు ప్రమాదాలకు కారణమయ్యే వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సిఐ లు కృష్ణ, మొగిలి, శ్రీనివాస్, మధుకర్, ఎస్ఐ లు ఐటీ కోర్ సిబ్బంది పాల్గొన్నారు.

# పశుగణన సర్వే ఆకస్మిక తనిఖీ

**-కిసాన్ క్రెడిట్ కార్డు పై రివ్యూ**

జయశంకర్ భూపాలపల్లి: జిల్లాలోని మహాదేవపూర్ మండలంలో నిర్వహిస్తున్న పశు గణన కార్యక్రమాన్ని జిల్లా పశు వైద్య, సంవర్ధక శాఖ అధికారి కుమారస్వామి గురువారం ఆకస్మికంగా తనఖీ చేశారు. జనాభా లెక్క ల మాదిరిగానే పశు సంవర్థక శాఖ పశు గణన కార్యక్ర మాన్ని చేపట్టింది. గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో పశుసంపద అత్యంత కీలకం. మానవ జీవన శైలిలో శాస్త్ర సాంకేతికంగా ఎంతో పురోగతి సాధించినప్పటికీ అధిక శాతం వ్యవసాయ అనుబంధ రంగంతో జీవనోపాధి పొందుతున్న అంశాన్ని దృష్టిలో పెట్టుకుని కేంద్ర ప్రభుత్వం ప్రతి ఐదేళ్లకోసారి పశువుల గణన చేపడుతోంది. దీనికి అనుగుణంగా 21వ అఖిల భారత పశు గణన ఈ నెల 25 నుంచి వచ్చే ఏడాది ఫిబ్రవరి 28 వరకు మూడు నెలల పాటు ఈ కార్యక్రమం మండల పరిధిలో కొనసాగనుంది. లైవ్ స్టాక్ సెన్సస్ పేరిట ప్రత్యేక పోర్టల్, ప్రత్యేక యాప్‌లో వివరాల నమోదు చేయాలి. రెవెన్యూ గ్రామం యూనిట్‌గా సర్వే చేయడం జరుగుతుంది. మండలంలో 7 మంది ఎన్యుమరేటర్ల గుర్తించి వారి పని తీరును మండల పశువైద్య అధికారి పర్యవేక్షణ చేయడం జరుగుతుంది. పశువైద్య అధికారులు, సిబ్బంది, గోపాల మిత్రలు క్షేత్రస్థాయిలో ప్రతి పాడి రైతు కుటుంబం వద్దకు వెళ్లి పశుగణన చేయాల్సి ఉంటుంది. పలు అంశాలపై ఆరా తీసి వివరాలను ప్రత్యేక యాప్‌లో నమోదు చేయాల్సి ఉంది. తెల్లజాతి పశువులు, నల్లజాతి పశువుల తోపాటు గొర్రెలు, మేకలు, పందులు, కుక్కలు, కోళ్లు, ఇళ్లు పెంపుడు పశువులన్నింటి వివరాలు నమోదు చేస్తారు. ఆ రైతు పేరు, ఇంటి నంబర్, ఫోన్ నంబర్, పశువుల వివరాలతో పాటు వాటి వయస్సు ఇతరత్రా వివరాలను డిజిటలైజేషన్ ద్వారా పోర్టల్‌లో నమోదు చేస్తారు. మహాదేవ్ పూర్ మండలంలోని మహాదేవపూర్, అన్నారం సూరారం గ్రామాలలో చేపడుతున్న పశు గణన కార్యక్రమాన్ని జిల్లా పశువైద్య మరియు పశుసంవర్ధక శాఖ అధికారి డా. అసోద కుమారస్వామి ఆకస్మిక తనిఖీ చేయడం జరిగింది. పశుగణనకు సంబంధించిన పోస్టర్లను స్థానిక పశువైద్యశాలలో ఆవిష్కరించడం జరిగింది. మండలంలో జరుగుతున్న పశు గణన సర్వే తో పశుసంపద డేటాను క్షేత్ర స్థాయిలో సేకరించాలని సూచించారు. అలాగే పశువుల యజమానులు కూడా పశువుల గణనకు వచ్చే అధికారులకు పూర్తి సమాచారం అందించి సహకరించాలని ఆయన కోరారు. ఈ గణనతో పశువుల లెక్క పక్కాగా తేలనుంది. దీనిని ఆధారంగా చేసుకుని సంబం ధిత వ్యాక్సిన్లు, ప్రభుత్వ సబ్సిడీ దానా తదితర వాటిపై ప్రభుత్వాలు సులభంగా నిర్ణయం తీసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. అలాగే కిసాన్ క్రెడిట్ కార్డ్ అవకాశాన్ని పాడి రైతులు ఉపయోగించుకోవాలని రైతులతో ముఖాముఖి నిర్వహించి తెలియపరచడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పశు వైద్య అధికారి డా.రాజబాబు గౌడ్, సిబ్బంది హరి నాయక్, కళ్యాణ్, నాగభూషణం మరియు లక్ష్మణ్ పాల్గొన్నారు.



# ఆడపిల్లల సౌకర్యార్థం వసతి గృహాలకు పక్క భవనాలు నిర్మించాలి

**-సరైన భద్రత కల్పించాలి**

**-మంథనిలో బాలికల ఎస్సీ హాస్టల్ సంఘటనలోని బాధ్యులను కఠినంగా శిక్షించాలి**

**- బిజెపి జిల్లా అధ్యక్షుడు చంద్రుపట్ల సునీల్ రెడ్డి**



మంథని: ఎస్సీ ఎస్టి ఆడపిల్లల సౌకర్యార్థం వసతి గృహాలకు పక్క భవనాలు నిర్మించి, సరైన భద్రత కల్పించి వారి తల్లిదండ్రుల్లో ధైర్యం నింపాలని భారతీయ జనతా పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులుచంద్రుపట్ల సునీల్ రెడ్డి అన్నారు. మంథని పట్టణంలోని బిజెపి కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంథనిలోని ఎస్సీ వెల్ఫేర్ బాలికల వసతి గృహంలో ఉంటున్న 15 ఏళ్ల మైనర్ బాలికకు అదే హాస్టల్ లో పనిచేస్తున్న వంట మనిషి డబ్బులు ఆశ చూపించి మాయమాటలతో సభ్య సమాజం తలదించుకునే విధంగా ఆ బాలిక వద్ద అసభ్యకరంగా ప్రవర్తించి ఒక మాఫియా ముఠాకు బాలిక వ్యక్తిగత చిత్రాలను పంపించిన ఘటన చాలా దురదృష్టకరమని అన్నారు. తెలంగాణ రెండో ముఖ్యమంత్రి గా చెలామణి అవుతున్న మంత్రి శ్రీధర్ బాబు సొంత నియోజకవర్గ కేంద్రం మంథని లో జరగడం చాలా సిగ్గుచేటని అన్నారు. ఎస్సీ వెల్ఫేర్ హాస్టల్ పక్కా భవనాలు ఎందుకు కట్టించలేదని, ప్రైవేట్ భవనాలలో ఆడపిల్లలను ఉంచి వారి జీవితాలతో ఆడుకోవద్దని సూచించారు. ఎలాంటి భద్రత ప్రమాణాలు పాటించకుండా సరైన ఇన్చార్జిలను నియమించకుండా తూతూ మంత్రంగా ప్రభుత్వం హాస్టల్లను కొనసాగిస్తున్నారన్నారు. ఇలాంటి దుర్ఘటనకు పాల్పడినటువంటి బాధ్యులను, ఈ సంఘటనకు అలసత్వం ప్రదర్శించిన అధికారులను వెంటనే సస్పెండ్ చేసి వారిపై వెంటనే చర్యలుతీసుకొని దీని వెనకాల నడుస్తున్న మాఫియా ముఠాను పూర్తిగా అరెస్టు చేయాలని అన్నారు. వసతి గృహంలో ఉంటున్న పిల్లలకు నాణ్యమైన ఆహారం అందించాలని తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా మంథని మున్సిపల్ పరిధిలో జరుగుతున్న రోడ్డు నిర్మాణాలలో అండర్ డ్రైనేజీ సిస్టం పూర్తిగా కనుమరుగైందని కేవలం కొన్ని ఏరియాలలో మాత్రమే సెంట్రల్ డ్రైనేజీ సిస్టంను నిర్మించడం ఏంటని మున్సిపల్ పరిధిలో అన్ని ఏరియాలలో సెంట్రల్ డ్రైనేజ్ సిస్టం ఏర్పాటు చేయాలన్నారు. నియమ నిబంధనలను తుంగలో తొక్కి కాంట్రాక్టర్లు నాయకులు కాసులకు కక్కుర్తి పడి మంథని అభివృద్ధిని కాల రాస్తున్నారని ఆయన మండిపడ్డారు. ఈ సమావేశం అనంతరం మహాత్మా జ్యోతి రావు పులే వర్ధంతి సందర్భంగా వారి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సమావేశంలో బిజెపి సీనియర్ నాయకులు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండపాక సత్య ప్రకాష్, కేంద్ర ఫిల్మ్ సెన్సార్ బోర్డు మెంబర్ బోగొజు శ్రీనివాస్, జిల్లా అధికార ప్రతినిధి పోతర వేణి క్రాంతి కుమార్, అసెంబ్లీ కో కన్వీనర్ నాంపల్లి రమేష్, పట్టణ అధ్యక్షుడు సబ్బని సంతోష్, ప్రధాన కార్యదర్శులు సామల అశోక్, ఎడ్ల సాగర్ నాయకులు వొజ్జల మురళీకృష్ణ బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# ప్రతి కేసులో క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ఉండాలి

**- పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించేలా చర్యలు తీసుకోవాలి**

**- గంజాయి రవాణా, విక్రయాలపై ప్రత్యేక నిఘా ఉంచాలి**

**- హెల్మెట్ తప్పనిసరిగా ధరించే నిబంధనను అమలు చేయాలి**

**- జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

జగిత్యాల: నేర విచారణ, నేర నిరూపణ సమర్థవంతంగా చేయడం ద్వారానే నిందితులకు కోర్టు ద్వారా శిక్షలు పడే అవకాశం ఉంటుందని, చాలా రోజుల నుండి పెండింగ్లో ఉన్న కేసులపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తూ వాటిని త్వరితగతిన పరిష్కరించే విధంగా పోలీస్ అధికారులంతా పని చేయాలని జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ సూచించారు .జిల్లా పోలీసు కార్యాలయంలో అదికారులతో నిర్వహించిన నేర సమీక్షా సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ ఇప్పటివరకు నమోదైన కేసులలో నాన్ గ్రేవ్ కేసులు, గ్రేవ్ కేసుల విషయంలో తీసుకోవలసిన చర్యలు గురించి అధికారులకు వివరించారు. జిల్లాల, రాష్ట్ర సరిహద్దుల నుండి వచ్చే గంజాయి సరఫరా చేసే మూలాలను, కీలక వ్యక్తులను గుర్తించి వారిపై కేసులు నమోదు చేసి అక్రమ రవాణా పకడ్బందీగా నియంత్రించాలన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రతి రోజూ డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లు, వాహన తనిఖీలు నిర్వహించాలని,బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే ప్రాంతాల పై నిఘా ఉంచాలని వారి పై కేస్ లు నమోదు చేయాలని అన్నారు. .రోడ్డు ప్రమాదాల నివారణకు సంబంధిత అధికారులతో కలిసి ప్రమాదాలు ఎక్కువగా జరుగు ప్రదేశాలను గుర్తించి వాటి నివారణకు సూచి బోర్డ్ లు ఫ్లెక్స్ లు ను ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రమాదాల నివారణలో భాగంగా ద్విచక్ర వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించే నిబంధనను అమలు చేయాలని సూచించారు. రౌడీ,హిస్టరీ షీట్స్ ఉన్నవారిపై నిరంతరం పర్యవేక్షణ ఉంచాలని ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ చట్టవ్యతిరేక కార్యకలా పాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. విధినిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీస్ అధికారులను మరియు సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ భీమ్ రావు, డిఎస్పి లు రవీంద్ర కుమార్, రఘు చంధర్, రాములు,ఎస్బీ ఐటి కోర్ ఇన్స్పెక్టర్ లు ఆరిఫ్ అలీ ఖాన్, రఫీక్ ఖాన్,సి.ఐ లు రామ్ నరసింహారెడ్డి, రవి,నిరంజన్ రెడ్డి,కృష్ణ రెడ్డి, సురేష్,డీసీఆర్బీ ఐటీ కోర్ సిబ్బంది పాల్గొన్నారు.

# సర్వేలో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొనాలి

వరంగల్ డిఎంహెచ్ఓ డాక్టర్ సాంబశివరావు వెల్లడి

వరంగల్: వచ్చేనెల రెండు నుంచి జరిగే జాతీయ కుష్టు నిర్మూలన కార్యక్రమంలో భాగంగా నిర్వహించే సర్వేలో వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, ప్రజలు పాల్గొనాలని వరంగల్ జిల్లా డీఎంహెచ్ఓ డాక్టర్ బి సాంబశివరావు అన్నారు.వరంగల్ డిఎంహెచ్ఓ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నోడల్ సూపర్వైజర్లు, ఆశా సిబ్బందికి జరిగిన లేప్రసి అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. వరంగల్ జిల్లాలో డిసెంబర్ 2 నుండి 15 వరకు ఉదయము 6 గంటల నుండి 9 గంటల వరకు ఇంటింటి సర్వే ఆశా కార్యకర్తలు ,ఆరోగ్య కార్యకర్తలు ,ఆరోగ్య సిబ్బంది ద్వారా చేయడం జరుగుతుందని తెలిపారు .ప్రజలు స్వచ్ఛందంగా వైద్య ఆరోగ్య శాఖ సిబ్బందితో సహకరించి ఒంటిపైన పాలిపోయిన , రాగి రంగులో, స్పర్శ జ్ఞానం లేని మచ్చలు ఉంటే వెంటనే వైద్య సిబ్బందికి సూపించాలని, చెవి వెనక, ముంజేతులు, కాళ్లు ఉపరితల నరములు, చెవివేలుపల నూనె రాసినట్లు బొడిపెలు ఉన్నచో, పరీక్షలు చేయించుకొని డాక్టర్ గారి సలహా మేరకు తగిన చికిత్సలు తీసుకోవాలని కోరారు. కుష్టి వ్యాధి పెద్ద రోగం కాదని మనం చేసిన పాపాల వల్ల వచ్చిందని గాని, శాపం వల్ల వచ్చిందని అని భావించవద్దన్నారు. కుష్టి వ్యాధి మైకోబాక్టీరియం లెప్రి అనే బ్యాక్టీరియా వలన వస్తుందని ఇది అన్ని రోగములవలనే నయమవుతుందని తెలిపినారు. కుష్టి వ్యాధితో బాధపడుతూ అంగవైకల్యం కలిగిన వారికి ఉచితంగా శస్త్ర చికిత్సలతో సరిచేసి నయం చేయవచ్చునని,ప్రజలంతా సహకరించి తమ వ్యాధులకు తగిన చికిత్సలు చేయించుకోవాలని కోరారు . శిక్షణా నంతరం సర్వేకు సంబంధించిన ఐఇసి మెటీరియల్స్ పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు, డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ మోహన్ సింగ్, ఫిజియోథెరపిస్టు డాక్టర్ నరసింహారెడ్డి, డిపిఎం ఓ లు వెంకన్న ,అనుపమ రెడ్డి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నోడల్ సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళల అభివృద్ధికి పాటుపడిన జ్యోతిరావు పూలే

**- ఆర్ఎస్ఎస్ కనుసన్నల్లోనే రాజ్యాంగం రద్దుకు కుట్ర : కేవీపీఎస్ రాష్ట్ర అధ్యక్షులు జాన్‌వెస్లీ**

**- పూలే 134వ వర్ధంతి**

మహబూబ్‌నగర్: మహిళల అభివృద్ధి కోసం పాటుపడిన మహానుభావుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని కేవీపీఎస్ రాష్ట్ర అధ్యక్షులు జాన్‌వెస్లీ అన్నారు. రిజర్వేషన్లను రద్దుచేసి అణగారిన వర్గాలను అభివృద్ధికి దూరంగా ఉంచేందుకు ఆర్ఎస్ఎస్ కనుసన్నల్లో రాజ్యాంగం రద్దుకు మతోన్మాద బీజేపీ కుట్ర చేస్తోందని చెప్పారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని సీపీఐ(ఎం) కార్యాలయంలో జ్యోతిరావు పూలే 134వ వర్ధంతి నిర్వహించారు. పూలే చిత్రపటానికి జాన్‌వెస్లీ, రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.సాగర్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.వెంకట రాములు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జాన్‌వెస్లీ మాట్లాడుతూ.. బడుగు బలహీనవర్గాలు, మహిళల అభివృద్ధి కోసం పూలే ఎంతో కృషి చేశారని అన్నారు. జ్యోతిరావు పూలే చిన్నతనం నుంచే సమాజంలో జరుగుతున్న కుల వివక్ష, అంటరానితనానికి వ్యతిరేకంగా, స్త్రీలకు సమాన హక్కుల కోసం కృషి చేశారని తెలిపారు.



సాంఘిక దురాచారాలకు వ్యతిరేకంగా పోరాడిన మహనీయుడన్నారు. యువతీయువకులు ఆయన స్ఫూర్తితో ముందుకెళ్లాలని సూచించారు. స్త్రీలకు సమాన హక్కులు కావాలని, స్త్రీ విద్యపై పోరాడారని, తన భార్య సావిత్రిబాయి పూలేకు స్వయంగా చదువు నేర్పించి ఆమె ద్వారా 1948లో పూణేలో బాలికల విద్య కోసం పాఠశాలను ప్రారంభించారని వివరించారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ వర్గాలకు రిజర్వేషన్లు కల్పించిందన్నారు. కానీ, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఆ రిజర్వేషన్లను రద్దుచేసి అణగారిన వర్గాలను అభివృద్ధికి దూరంగా ఉంచేందుకు యత్నిస్తోందని ఆరోపించారు.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**